ong-5_ong-5.qxd 1/28/2026 11:59 PM Page 1



## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, ప్రభాతవార్త



బుధవారం ఒంగోలు నగరంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని పెళ్లూరు నందు శ్రీశ్రీశ్రీ గురునాధేశ్వర స్వామి సమేత శ్రీ జ్వాలా ముఖి అమ్మవారి అనుగ్రహ శక్తిపీఠం నందు 19వ వార్షికోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు. అదే విధంగా నగరంలోని 32వ డివిజన్ నందు భోళా నాగేంద్ర కుమార్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. టంగుటూరు మండలం కందులూరు గ్రామం నందు దామచర్ల వెంకయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు మండలం యరజర్ల గ్రామం నందు దామచర్ల వెంకట్రావు భౌతికాయానికి నివాళులర్పించారు.



## ఆరోప్లాంటు మరమ్మతులకు రూ.25 వేలు వితరణ

జె.పంగులూరు జనవరి 28 ప్రభాతవార్త



మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్ లో మిబరిస్ ఫెయిల్ లై 563 టీడీఎస్ తో త్రాగునీరు వస్తున్నందున ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు పాఠశాల స్థలదాత వసంత నారాయణ మనవరాలు ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన కెక్కెర పద్మజ భర్త వెంకటేశ్వర్లుకు (శ్రీ చీఫ్ జనరల్ మేనేజర్ బ్యాంకు అఫ్ బరోడా) బుధవారం తెలియపరిచారు. వెంటనే స్పందించి వారు పాడైపోయిన మిబరిస్ ల స్థానంలో ..25,000/విలువ గల క్రొత్తవి వాటితో మరమ్మత్తులు చేసి బుధవారం పాఠశాలకు అందించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని 300 మంది విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఆరోగ్యకరమైన మిల్లర్ వాటర్ ను అందించినందుకు వారికి మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీలు చేసిన ఎంపిడిఓ

కొత్తపట్నం, జనవరి 28, ప్రభాతవార్త



కొత్తపట్నం మండలంలోని ఎస్సి బాలికల వసతి గృహాన్ని కొత్తపట్నం మండలం ఎంపీడీవో శ్రీకృష్ణ, ఈవో ఆర్డి గోపాలకృష్ణ, బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. పిల్లలకు పెట్టే భోజన వసతులను హాస్టల్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించడం జరిగింది.

## మండల దివ్యాంగుల అధ్యక్షునిగా పిన్ని శివయ్య ఏకగ్రీవం

కొత్తపట్నం జనవరి 28. ప్రభాతవార్త



మండల దివ్యాంగుల అధ్యక్షునిగా పిన్ని వారి పాలెం చెందిన పిన్ని శివయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బుధవారం మండలంలోని పల్లెపాలెంలో ఉన్న తుఫాన్ షెల్టర్ వద్ద 15 పంచాయితీల్లో దివ్యాంగులు 258 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పురిని నాంచార్లు పాత కమిటీ ఆధ్వర్యంలో కొత్త అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాజీ అధ్యక్షులు జిల్లా సమైక్యకు పంపడం జరిగింది. నూతన అధ్యక్షులు పిన్ని శివయ్య పిన్ని వారి పాలె ఉపాధ్యక్షులు విస్సారపు కాంతారావు గమల్లపాలెం సెక్రెటరీ పురిని కుమారి కొత్తపట్నం జాయింట్ సెక్రెటరీ నాయుడు బాలకోటయ్య పల్లెపాలెం కోశాధికారి కట్ట కోటేశ్వరరావు పాదర్తి జాయింట్ కోశాధికారి మేకపోతుల కృష్ణ గమల్ల పాలెం కమిటీ సలహాదారి కోడూరు వెంకటేశ్వరమ్మ మొటమా ల ఈ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం మండలంలో దివ్యాంగుల సమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ కమిటీ కృషి చేస్తామని తెలియజేసినారు

## సముద్రపు నాచు పెంపంపై అవగాహన సదస్సు

కొత్తపట్నం, జనవరి 28 ప్రభాతవార్త




కొత్తపట్నం మండల మహిళా సమాఖ్య కార్యాలయములో మత్యకార గ్రామాల గ్రూపు లీడర్లు మరియు గ్రూపు సభ్యులకు సముద్రపు నాచు పెంపకము పై శిక్షణా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. గ్రూపు లోని ఆసక్తి ఉన్న సభ్యులను గుర్తించి సెర్ప్ ద్వారా ఆర్థిక సహాయము అందించుట జరుగుతుందని డిపియం డి.రజనీకాంత్ తెలియజేసినారు. సముద్రం లో కనీసం 30 నుండి 36 ఉప్పు నీటి శాతం ఉండే ఏరియా లో రాక్స్ ఏర్పాటు చేసి సముద్రపు నాచు ఎ విదముగా నాచు నాటి పెంచవలెనో టెక్నికల్ సలహాలు ,సూచనలను మత్య శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస రావు తెలియజేసినారు. మండలంలోని మత్యకార గ్రామాల అయిన గుండమాల, పిన్నివారి పాలెం, కె.పల్లె పాలెం, ఈతముక్కల, మడనూరు గ్రామాల నుండి గ్రూపు లీడర్లు, సభ్యులు, మండల ఎపియం బి.శ్రీనివాస ప్రసాద్., ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆషా,సిసి లు రామ రావు,సుధాకర్, ఝాన్సి, మండల సమాఖ్య అధ్యక్షురాలు వి.ఎసమ్మ తదితరులు హాజరయ్యారు.

## కరేడులో పొలంపిలుస్తుంది కార్యక్రమం

ఉలవపాడు,జనవరి 28, ప్రభాతవార్త:



పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కరేడు పంచాయితీలో సాగులోవున్న వరి, వేరుశనగ పంటలను మండల వ్యవసాయాధికారి డి.విజయకుమార్ పరిశీలించారు.వరిలో కాండంతొలుచు మరియు ఆకుముడుత పురుగు నివారణకు కార్బోఫ్యూరాన్ 3బి గుళికలు ఎకరాకు 10 కేజీల చొప్పు నవాడాలని సూచించారు. వరి పాలు పోసుకొనే దశలో ఎకరానికి 70కేజీ లయూరియా,20కేజీల పొటాష్ వాడాలన్నారు. ప్రస్తుతం వేరుశెనగ పంట పూత దశలో ఉన్నందున అధికంగా ఊడలు దిగి కాయ నాణ్యంగా రావడానికి ఎకరానికి 200 కేజీల జిప్సం వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏకిషోర్, వి హెచ్ ఏ మాసూద్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులు

చీమకుర్తి, జనవరి 28, ప్రభాతవార్త

శ్రీ చైతన్య టెక్నో స్కూల్ చీమకుర్తి శాఖ విద్యార్థులు ఇటీవల ఒంగోలు లో జరిగిన క్యాట్ లెవెల్ 2 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను చాటి 1000 రూపాయల నగదు బహుమతి ప్రశంస పత్రము మరియు గోల్డ్ మెడల్ ను సాధించారు. ఆర్ ఐ అనిల్ కుమార్, ప్రకాశం జిల్లా సమన్వయకర్త జి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలిమాదేవి, అకడమిక్ డీన్ అశోక్ కుమార్ మరియు ఉపాధ్యాయు ని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## తూర్పు కొప్పెరపాడులో సబ్ స్టేషన్ నిర్మాణం: మంత్రి గొట్టిపాటి

జె.పంగులూరు జనవరి 28 ప్రభాతవార్త



మండలంలోని గ్రామాల ప్రజలకు విద్యుత్ అంతరాయాలు లేకుండా నిరంతరం మెరుగై నవిద్యుత్ అందించడమే లక్ష్మంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామంలో విద్యుత్ నివారణకై నూతనంగా 33/11 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుకు సుమారు రూ. 4.36 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్నామని బుధవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం ఫలితంగా తూర్పు కొప్పెరపాడు, తూర్పు తక్కెళ్ళపాడు, చందలూరు మరియు నూజెళ్ళపల్లి గ్రామాల్లో లోవోల్టేజీ సమస్యలు తొలగి, నిరంతర విద్యుత్ అందుబాటులోకి రావడంతో ప్రజల అవసరాలను గుర్తించి నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు పట్ల ఆ గ్రామాల ప్రజలతోపాటు స్థానిక ప్రజలు మరియు రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాలో ఇసుక తోడేళ్లు..

- తవ్వకాలతో వట్టిపోతున్న భూగర్భ జలాలు
- తీరంలో కూడా ఇసుక దొంగలు

ఒంగోలు, ప్రభాతవార్త

ఇసుక దొరకడమే తరువాయి వాగైన, వంకైన, చివరకు సముద్ర తీరమైన దోచుకోవడమే అన్నట్లు జిల్లాలో తవ్వకాల మాఫియా తయారైంది. సముద్ర తీరంలో ఇసుక తొవ్వి నది ఇసుకలో కలిపి అమ్మేస్తున్నారు. ఈ విషయంపై రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసిన కనీసం పట్టించుకోవడం లేదు. జిల్లాలో నిర్మాణ రంగం పనులు చురుగ్గా జరుగుతున్నాయి. దీంతో ఇసుకకు డిమాండ్ పెరిగింది. ఇదే అవకాశంగా చేసుకుని అక్రమార్కులు తీర ప్రాంతాల్లో తవ్వకాలు ప్రారంభించారు. సముద్ర ఇసుక నిర్మాణాలకు వినియోగిస్తే గోడలు బీటలు బారుతాయి. భవనాల జీవన కాలం తగ్గిపోతుంది. కానీ ఇవేవి అక్రమార్కులకు పట్టడం లేదు. దీనికి తోడు ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీరానికి రక్షణగా ఉండే దిబ్బలు కాస్త కరిగిపోతున్నాయి. తీరం వెంట భారీ గుంతలతో రాత్రి వేళల్లో వేటకు వెళ్తున్నప్పుడు ప్రమాదాల భారిన పడుతున్నామని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. నదులు సైతం ఇసుక కాసురులు వదలడం లేదు. సహజ వనరులను నిరంతరాయంగా నమిలిమింగేస్తున్నారు. ఇష్టరీతిన తవ్వకాలు సాగిస్తూ మన్నేరు, పాలేరు, గుండ్లకమ్మ నదికి గర్భశోకాన్ని మిగులుస్తున్నారు. తాము మాత్రం ఇనుప పెట్టెల్లో నింపుకుంటున్నారు. నదులను తోడేసి నల్లదనాన్ని పోగేసుకుంటున్నారు. మరి కొందరు ఉచితం మాటున అనుచితంగా వ్యవహారిస్తున్నారు. అనుమతుల మాటున భారీ యంత్రాలతో నది గర్భాలను చీల్చేస్తున్నారు. వంతెనల సమీపం లోనూ తవ్వకాలు చేపట్టి కట్టడాలను ప్రమాదపు అంచులోకి నెడుతున్నారు. నిబంధనలకు విరుద్దంగా తొలగిస్తుండడంతో సమీపంలోని బోరుబావులు ఉట్టిపోతున్నాయి. ఇసుకాసురులతో పాటు విజయవాడ, బెంగుళూరు హైవే పనుల పేరుతోను నదిలో ఇష్టమొచ్చినట్లు



తవ్వకాలు సాగిస్తున్నారు. దీంతో నదుల గర్భంలో పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. తవ్వకాలకు అడ్డుగా ఉన్నాయంటూ సాగు నీటి గొట్టాలను కూడా ధ్వంసం చేస్తున్నారు. పాలేరు, మన్నేరు, గుండ్లకమ్మ పరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ తవ్వకాలు రవాణాపై రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఇష్టరీతిన తవ్వకాలు సాగిస్తుండడంతో భూగర్భ జలాలు పాతాళం వైపు పరుగులు తీస్తున్నాయని, తమ బోరు బావులు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాలకు తడులు అందించేందుకు సాగునీటి సమస్య తలెత్తుతుందని ఆందోళన చెందుతున్నారు. మరొక వైపు ఒంగోలు ఇసుక అక్రమ డంపుల పేరుతో ఇసుక మాఫియా దోపిడి చేస్తుంది. నగరంలో నార్త్‌బైపాస్, కర్నూలు బైపాస్ రోడ్డులో మైనింగ్ అధికారులు అక్రమ డంపులకు అనుమతులు ఇచ్చి ఇసుక వినియోగదారులకు దోపిడి చేస్తున్నారు. టిప్పర్ నెల్లూరు ఇసుక సైతం ప్రభుత్వ డంప్‌లో రూ.14వేలు లభిస్తుంటే ప్రైవేటు డంప్‌లో టిప్పర్ ఇసుక ధర రూ.36వేలు పలకడం విశేషం. ప్రభుత్వ డంప్‌లో ఇసుక ట్రాక్టర్ల ద్వారా రూ.3500లకు లభిస్తుండగా, ప్రైవేటు ఇసుక డంప్‌లో ట్రాక్టర్ రూ.8వేలు లెక్కన విక్రయాలు చేస్తున్నారు. మైనింగ్ అధికారులు ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చేలా ప్రభుత్వ ఇసుక డంప్‌ను ప్రచారం చేయాల్సి ఉండగా అవినీతికి పాల్పడుతూ అక్రమార్జనే లక్ష్యంగా మామూళ్ల కోసం ప్రైవేటు ఇసుక మాఫియాకు సహకరిస్తున్నారు. నగరంలో విచ్చలవిడిగా 40 ప్రైవేటు డంప్‌లు ఇసుక వ్యాపారం చేస్తున్నా మైనింగ్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకోవడంతో ఇళ్ల నిర్మాణాలు సైతంవేగంగా జరుగుతున్నాయి. ఇసుక విపరీతమైన డిమాండ్ ఉండడంతో మాఫియా అడ్డగోలుగా దోపిడి చేస్తుంది. సామాన్య ప్రజలు ఇళ్ల అవసరాల కోసం ఇసుక తరలించుకోవాలంటే ఎక్కడ లేని నిబంధనలు పెట్టి మైనింగ్ అధికారులు నానా ఇబ్బందులు పడుతున్నారని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ డంప్‌ల ద్వారా ఇసుకను తరలించే విధంగా సామాన్యులు ఇళ్లు కట్టుకునే వారికి ఉచితంగా సరఫరా చేయాల్సి న బాధ్యత అధికారులపై ఉంది.

## సమ్మెనోటీసు ఇచ్చిన అంగన్వాడీలు

ఉలవపాడు, జనవరి 28, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం విధించిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెలోకి అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఉలవపాడు ప్రాజెక్టు కమిటీ వెళుతున్నట్లు బుధవారం నాడు సిడిపిఓ మాధవి లతకు నోటీసు అందజేశారు. ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని 183 సెంటర్లను స్వచ్ఛందంగా మూసివేసి వర్కర్లు హెల్పర్లు అందరూ ఈ సమ్మెలో పాల్గొంటారని నోటీసులో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, గుడ్లూరు మండల కన్వీనర్ కొట్టే వెంకయ్య, ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు చిరితోటి ఇంద్రావతి, నాయకులు, ఆర్ గీత, కోటేశ్వరి, జూపూడి ప్రవీణ పాల్గొన్నారు.

## 30వ తేదీలోపు రైతుల పేర్లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

జె. పంగులూరు జనవరి 28 ప్రభాతవార్త




మండల లోని అలవలపాడు, జాగర్లమూడి వారి పాలెం గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి వివరించి, రబీ 2025-26 కాలంలో పంట సాగుచేసిన ప్రతి రైతు, కౌలు రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాల న్నారు. ఈనెల 30వ తారీకు లోపు ఏపీ .ఎఫ్.ఆర్ పోర్టల్ లో రైతుల పేర్లు నమోదు చేయించుకోని వారు ఉన్నట్లయితే వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఇంక నమోదు చేయించుకొని వారికి పీ.ఎం కిసాన్ యోజన పథకంలో లబ్ధి పొందే నగదు నిలిచిపోవడానికి అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ మీ రైతు సేవ కేంద్రం సిబ్బందిని కలిసి ఏపీ..ఎఫ్.ఆర్ పోర్టల్ లో మీ పేర్లు నమోదు చేయించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, కౌలు రైతులు వ్యవసాయ సహాయకులు చిన్నబాబు, టీ. గోపి కిరణ్ పాల్గొన్నారు.

## గ్రూపు-2కు ఎంపికైన రెవెన్యూ కార్యాలయ ఉద్యోగి సందీప్

సంతనూతలపాడు, జనవరి 28, ప్రభాతవార్త



ఏపీపీఎస్సీ గ్రూపు ఫలితాల్లో సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నెమలిదిన్నె సందీప్ ఎంపికయ్యారు. గ్రూపు2లో భాగంగా సందీప్ డిప్యూటీ తహసీల్దార్‌గా నియమితులయ్యారు. సందీప్ సంతనూతలపాడు రెవెన్యూ కాఆ్యలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా 2023 సంవత్సరం సెప్టెంబర్ నెలలో మొదటి పోస్టింగ్‌లో భాగంగా నియమితులయ్యారు. గత 28 నెలల నుండి సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో సందీప్ జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఈనెల 28న బుధవారం నాడు గ్రూపు -2 ఫలితాల్లో సందీప్ ఎంపికయ్యారు. సందీప్ స్వగ్రామం మార్కాపురం మండలం బసిరెడ్డిపల్లె నెమలిదిన్నె పెద్ద వెంకటరెడ్డి, రంగమ్మల కుమారుడు సందీప్. వెంకటరెడ్డికి ఇరువురు కుమారులు ఒక కుమార్తె కలరు. సందీప్ చివరి వారు. సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఎన్.మాబు సుభాని, మండల సర్వేయర్ ఎం.రాజేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామ్ తేజ్, పలువురు వీఆర్వోలు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, గ్రామాల సర్వేయర్లు గ్రూపు-2కు ఎంపికైన సందీప్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## కనిగిరి రైలుకు గ్రీన్ సిగ్నల్ దిశగా అడుగు

- గుంటూరు- కనిగిరి రైలు సేవకు మార్గం సుగమం
- నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైన్ పూర్తి నేపధ్యంలో సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, జనవరి 28, ప్రభాతవార్త



నడికుడి- శ్రీకాళహస్తి కొత్త బ్రాడ్‌గేజ్ రైల్వేలైన్ పూర్తి కావడంతో గుంటూరు నుంచి కనిగిరి వరకు పూర్తి స్థాయి రైలు సేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిధిగా నారా చంద్రబాబునాయుడిని కోరారు. అమరావతిలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గుంటూరు- కనిగిరికి రైలు ప్రారంభమైతే ఈ ప్రాంత ప్రజలకు ప్రయాణ సౌకర్యం గణనీయంగా మెరుగుపడుతుందని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపార వర్గాలకు ఈ రైలు సేవ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. రైల్వే శాఖ ఉన్నతాధికారులతో జరగనున్న సమావేశానికి ముందుగానే ముఖ్యమంత్రిని కలిసి ఈ అంశంపై ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర వినతిపత్రాన్ని అందజేశారు. నడికుడి- శ్రీ కాళహస్తి రైల్వే లైన్ పనులు పూర్తయ్యాయని, ఈ మార్గంలో రైలు సేవ ప్రారంభించడం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, గుంటూరు నుంచి కనిగిరి వరకు రైలు నడిపే అవకాశాలను తక్షణమే పరిశీలించాలని రైల్వే శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## కనిగిరి ట్రిపుల్ ఐటీ భవన నిర్మాణానికి త్వరలో టెండర్లు

- మంత్రి నారా లోకేష్ ఆదేశం

కనిగిరి, జనవరి 28, ప్రభాతవార్త



కనిగిరిలో ట్రిపుల్ ఐటీ శాశ్వత భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంత్రి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. ముఖ్యంగా కనిగిరిలో మంజూరైన ట్రిపుల్ ఐటీ కళాశాల భవన నిర్మాణానికి అవసరమైన విధులను వెంటనే కేటాయించాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా, భవన నిర్మాణానికి వెంటనే టెండర్లు పిలిచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. కనిగిరి ప్రాంత విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. ఈ భేటీపై ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, కనిగిరి చిరకాల కోరిక అయిన ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఫిబ్రవరి 15 నాటికి 100 పన్నులు వసూలుచేయాలి

- డిపిఓలను,ఇతర పంచాయితీ శాఖ అధికారులను ఆదేశించిన కమీషనర్

ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి పన్నులు, ఇతర పన్నుల వసూలును వేగవంతం చేయాలని, ఫిబ్రవరి 15 నాటికి 100 శాతం పన్నుల వసూలు సాధించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ వి.ఆర్. కృష్ణ తేజ ఐ.ఏ.ఎస్. అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన బుధవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల డీపీఓలతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీపీఓలు, డీడీఓలు, డీఎల్‌పీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, తక్కువ పురోగతి ఉన్న పంచాయతీ అభివృద్ధి అధికారులు (పిడీఓలు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్నుల వసూలు పెంచేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. తక్కువ పురోగతి ఉన్న గ్రామ పంచాయతీల్లో డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్లు, డిప్యూటీ ఎంపీడీఓలు, స్వయంగా క్యాంప్ చేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలను కలిసి పన్నుల చెల్లింపుపై అవగాహన కల్పించడంతో పాటు, డిజిటల్ పేమెంట్లకు సహకారం అందించాలన్నారు. ప్రతి మండలం, గ్రామ పంచాయతీ స్థాయిలో రోజువారీ పన్నుల వసూలు పురోగతిని సమీక్షించాలి, ప్రగతి లేని పిడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే వారం రోజుల్లో పురోగతి కనబడకపోతే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఫిబ్రవరి 15 నాటికి 100 శాతం పన్నుల వసూలు లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా పంచాయతీ అధికారి యం.వెంకటేశ్వరరావు జిల్లాలోని అధికారులకు పన్ను వసూళ్లపై దిశా నిర్దేశం చేశారు. గ్రామపంచాయతీ వారీగా, మండలాల వారీగా రోజువారి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటికి అనుగుణంగా వసూలు చేయాలని, తక్కువ పురోగతి ఉన్న/ పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ అభివృద్ధి అధికారులు, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులపై నివేదికలు అందించాలని డివిజనల్ పంచాయతీ అధికారులను, డివిజనల్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు.

# బస్సు షెల్టర్ ఉన్న బస్సు ఆగదు

- విద్యార్థులు ఎండలో నిలబడాల్సిందే.. ప్రమాదంలో సహవాసం చేయాల్సిందే
- ఫిర్యాదు చేసిన స్పందించిన ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు






**బల్లికురవ, జనవరి 28, ప్రభాతవార్త**
అది అద్దంకి, నార్కట్‌పల్లి రహదారి అది. నిత్యం వాహనాల రద్దీతో ప్రమాదాలు జరిగే చోటు కూడా అదే.ఆ రహదారి పక్కనే బస్సు షెల్టర్ ఉన్న అక్కడ బస్ ఆగకపోవడంతో విద్యార్థులు రహదారి పై నిలబడాల్సిందే.ప్రమాదాలతో సహవాసం చేయాల్సిందే. మండలంలోని వి.కొప్పెరపాడు ఉన్నత పాఠశాలకు రాకపోకలు సాగించే విద్యార్థులకు ఇలాంటి ప్రమాదకర పరిస్థితి. స్థానిక ఉన్నత పాఠశాల పని చేసిన అన్ని రోజులు విద్యార్థులు పాండు ఎండలో పల్లె వెలుగు కోసం ఎదురుచూడాల్సిందే. స్థానిక ఉన్నత పాఠశాలలో 462 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో సాదు నగర్, శాంతి నగర్, ఎస్ఎల్ గుడిపాడు, రామాంజనేయపురం, కూకట్లపల్లి గ్రామాల నుండి 150 మంది విద్యార్థులకు పైగానే ఈ పాఠశాలకు పల్లె వెలుగు బస్సులలో రాకపోకలు సాగిస్తుంటారు. బస్సులు ఆగే ప్రాంతానికి సమీపంలోనే అందమైన బస్సు షెల్టర్ కూడా ఉంది. కానీ అక్కడ బస్సులు ఆగవు. బస్సులు ఆగే చోట విద్యార్థులు ప్రమాదకర పరిస్థితులు ఎదుర్కొంటూ, పైన ఎండ, కింద పాదాలు కాలుతూ నిలబడాల్సిందే. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇక్కట్లను గుర్తించి బస్సు షెల్టర్ దగ్గర బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని అద్దంకి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఎస్ఎంసీ చైర్మన్ దమ్ము అంజయ్య పలు మార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో కూడా ఫిర్యాదు చేశారు. అయినా ప్రయోజనం శూన్యం. ఇప్పుడిప్పుడే ప్రచండ భానుడు తన ప్రతాపాన్ని చూపటం ఆరంభించారు. ఇంతటి ఎండలోను బస్సు వచ్చే వరకు నిలువు కాళ్లపై నిలబడాల్సిందే. వీరిలో పాదరక్షలు లేని విద్యార్థులు కూడా ఉన్నారు. తమ బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియక, అక్షరం నేర్చుకోవాలనే ధ్యాసలో కష్టమైన ఇష్టంగా బడికి వస్తూనే ఉన్నారు. సంవత్సరాల తరబడి విద్యార్థులు ఇలా ఇక్కట్లు ఎదుర్కొంటున్నా ప్రజా ప్రతినిధులకు కానీ, ఆర్టీసీ అధికారులకు కానీ, కనికరం లేకపోవడం శోచనీయం. అందమైన స్లోగలను బస్సు చుట్టూ రాసుకుంటూ అందమైన పేర్లను వాడుకుంటూ, పల్లెలోని విద్యార్థుల మండుటెండలో పల్లె వెలుగు కోసం ఎదురుచూస్తున్న వారి ఇక్కట్లను పట్టించుకునే నాథుడే లేడు. గతేడాది డిసెంబర్ 5న మెగా తల్లిదండ్రుల సమావేశంలో బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అప్పుడు ఆయన దృష్టికి సమస్య తీసుకెళ్లారు. అయినప్పటికి ఏ మాత్రం మార్పు లేదు. శోచనీయంగా ఉంది కదూ..! ఇలాంటి ప్రమాదకర రహదారిలో విద్యార్థులు ఇలా పల్లె వెలుగు బస్సు కోసం ఎదురు చూడటం.. ఈ సరస్వతి పుత్రులపై పాలకులు ఎప్పటికి కనికరం చూపుతారో వేచి చూడటం తప్ప చేసేదేమి లేదు.

## పశు భీమా పథకానికి రూ.15వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి

- ఏపీ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్



**నాగులుప్పలపాడు, జనవరి 28, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరులో పశువైద్య శిబిరం జరిగిన సందర్భంగా గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించాలని, పశుసంవర్ధకశాఖ టీఆర్‌కే ప్రసాద్ పబ్లిసిటి ఎండ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ విజయవాడ ఎన్.వెంకటేశ్వరరావు జాయింట్ డైరక్టర్ జేడీ డాక్టర్ కే.జయ చంద్ర డిడి ఒంగోలు వారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు మాట్లాడుతూ పశు భీమా పథకం గత ఐదారు నెలల నుండి అమలులో లేదు. మొంథా తుఫాన్‌లో వేలాది జీవాలు అనేక రోగాల భారినపడి చనిపోయినా పైసా నష్టపరిహారం రాలేదు. నష్టపరిహారానికి సంబంధించి కేవలం 6000 రూపాయలే పెట్టడం వల్ల దీనిని చేయడానికి పెంపకం దారులు ముందుకు రావడం లేదు. కనుక పశుభీమా పథకానికి నిధులు కేటాయించి 15 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, ట్యాగ్ వేసి సిస్టం మార్చాలని, ప్రతి జీవానికి ఇన్సూరెన్స్ చేయాలని, నాచురోగం టీకాలు వెంటనే సరఫరా చేయాలని మన రాష్ట్ర పరిధిలోనే వ్యాక్సిన్ ప్రోగ్రామ్ ఉండాలని, అంతే కాకుండా గత ఎనిమిది నెలల నుండి పశువుల హాస్పిటల్స్‌కు మందులు రావడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా పశు వైద్య శిబిరాలకు మందులు లేకుండా శిబిరాలు నిర్వహించడం అంటే రాష్ట్ర ప్రభుత్వ ప్రచారానికి తప్ప రైతులకు ఎలాంటి ఉపయోగం జరగదు. ప్రత్యేకమైన నిధులు కేటాయించి అన్ని రకాల మందులు పశువైద్య శిబిరాల్లో రైతులకు సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎన్‌జీ పాడు ఏడీ పాలేటి శ్రీనివాసరావు, పశువైద్యాధికారి డాక్టర్ చిన్ని కృష్ణ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తూబాటి శ్రీకాంత్ గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు నక్కల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు మసిముక్కు భాస్కరరావు, యాదాల కోటయ్య, బట్టు సీతయ్య, నక్కల తిరుపతయ్య, కడెం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మా ఇంటూరి.. మచ్చలేని మనిషి

- కందుకూరుకు దొరికిన ఆణిముత్యం ఆయన
- బుర్రా గారూ..! పసలేని ఆరోపణలు ఇకనైనా మానుకోండి
- వైసీపీ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన లింగసముద్రం టీడీపీ నేతలు
- 2019-24 మధ్య దోపిడిని జనం ఇంకా మర్చిపోలేదు
- జడ్పీటీసీ భూకబ్జాలపై విచారణ చేయాలని డిమాండ్



**లింగసముద్రం, జనవరి 28, ప్రభాతవార్త**
కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుపై వైసీపీ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ చేసిన ఆరోపణలను లింగసముద్రం టీడీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. మంచి మనిషి, అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యేపై పసలేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. లింగసముద్రంలో బుధవారం టీడీపీ నేతలు మీడియాతో మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షుడు పూరిమిట్ల గురునాథం మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అవినీతికి ఆస్కారం లేకుండా అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసిన నిరంతర అభివృద్ధి కనిపిస్తోందని, ప్రజల ఆశీర్వాదాలు ఆయనకి మెండుగా ఉన్నాయన్నారు. అలాంటి మచ్చలేని ఎమ్మెల్యేపై బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని, 2019-24 మధ్య వైసీపీ చేసిన దోపిడిని ఆయన గుర్తు చేసుకుంటే బాగుంటుందని అన్నారు. కనిగిరిలో అన్నింటిలో అవినీతి చేసినందుకే, అక్కడి నుండి కందుకూరుకు ట్రాన్స్‌ఫర్ చేసిన సంగతి మరిచిపోవద్దని టీడీపీ నేతలు హెచ్చరించారు. వైసీపీ జడ్పీటీసీ చెన్ను నళిని పద్మ, ఆమె భర్త ప్రసాద్ వ్యవహార శైలి పై టీడీపీ నేతలు విరుచుకుపడ్డారు. గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని అనేక భూములను కబ్జా చేశారని, బలవంతంగా ఆన్‌లైన్లో తమ పేర్లు మీద నమోదు చేయించుకున్నారని ఆరోపించారు. చివరకు పీర్ల చావడి స్థలాన్ని కూడా వదిలిపెట్టలేదన్నారు. గతంలో వీరు చేసిన ఆగడాలపై విచారణ జరిపితే మరికొన్ని వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

**- నా భూమిని కాజేసేందుకు జడ్పీటీసీ దంపతులు కుట్ర : రైతు హనుమంతరావు**
పదపవని పంచాయతీలోని ముత్యాలపాడు పరిధిలో 863/1 సర్వే నెంబర్‌లో 5.24 ఎకరాల భూమిని తాను కొనుగోలు చేసినట్లు రైతు గుండపుశెట్టి హనుమంతరావు మీడియాకు వివరించారు. 1995లో ఆదాల రేవతి దగ్గర నుంచి తాను కొనుగోలు చేశానని, అయితే గత వైసీపీ ప్రభుత్వం నుంచి ఆ భూమిని ఆక్రమించేందుకు జడ్పీటీసీ చెన్ను నళిని పద్మ దంపతులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రెండేళ్ల క్రితం తాను ఆ భూమిలో జామాయిల్ మొక్కలు వేయగా, జడ్పీటీసీ మనుషులు వాటిని పీకివేసి, తనను చంపేందుకు ప్రయత్నించారని హనుమంతరావు తెలిపారు. తన ఫిర్యాదు మేరకు జడ్పీటీసీ, వారి అనుచరులపై రెండు కేసులు కూడా నమోదయ్యాయని తెలిపారు. ఇంకా అనేక స్థలాలను ఆక్రమించిన చరిత్ర వారిదన్నారు. తనకు జడ్పీటీసీ నుంచి ప్రాణహానీ ఉందని, పోలీసులు, అధికారులు జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయాలని హనుమంతరావు అభ్యర్థించారు. తన పొలాన్ని చదును చేసుకోవడంలో భాగంగానే కొంత మట్టిని తవ్వాల్సి వచ్చిందని వివరణ ఇచ్చారు. అంతే తప్ప తన స్థలం నుంచి మట్టిని అక్రమంగా తరలించలేదన్నారు. ఈ సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, పార్టీ నాయకులు అడపా రంగయ్య, సోంపల్లి మనోహర్, షేక్ రఫీ, కరిముల్లా, గాలంకి ప్రసాద్, ఉన్నం వీరాస్వామి, కిలారి కొండయ్య, బోయిళ్ళ కొండప నాయుడు, మద్దెల రామారావు, నాగిరెడ్డి, సోంపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కటకానిపల్లి, రామచంద్ర కోట గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**పెద్దదోర్నాల, జనవరి 28, ప్రభాతవార్త**
పెద్దదోర్నాలమండలంలోని కటకానిపల్లి, రామచంద్రకోట గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను మండల వ్యవసాయాధికారి డి.జవహర్‌లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగు చేసిన మిరప, సజ్జ, మొక్కజొన్న పంటలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఈ పంట నమోదు ప్రతి రైతు సాగు చేసిన పంటలను గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామంలో ఉన్న అన్ని ల్యాండ్ పార్సెల్స్‌ను ఈ పంట యాప్ నందు నమోదు చేయడం జరుగుతుంది. అలాగే ఈ పంట చేసిన ప్రతి రైతుకి మెసేజ్ కూడా వారి యొక్క చరవాణి నెంబర్‌కు వస్తుంది. రైతు కూడా ధృవీకరణ చేయాలి. కాబట్టి రైతులు అందరూ తప్పనిసరిగా 20.02.2026 లోపల మీరు సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే భూమి ఉన్న ప్రతి రైతు కూడా రైతు యాప్‌ని కూడా డౌన్లోడ్ చేసుకుని వ్యవసాయ సమాచారం, మార్కెట్ ధరలు, చీడ, పీడల గురించి ఈ యాప్ నందు తెలుసుకోవచ్చని తెలిపారు. సీడ్ ప్రొడక్షన్ కొరకు సాగు చేసిన మొక్కజొన్న పంటకు కంపెనీ వారి వద్ద నుండి రైతులు తప్పనిసరిగా అగ్రిమెంట్ తీసుకోవాలని తెలిపారు. అలాగే డ్రోన్ ద్వారా పంటలపై పురుగు మందులను, నీటిలో కరిగే ఎరువులను పిచికారి చేసుకొని, కూలీల కొరతను తగ్గించుకోవచ్చని తెలిపారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే పొలం పిలుస్తోంది లక్ష్యం



**లింగసముద్రం, జనవరి 28, ప్రభాతవార్త**
మండలంలోని మాలకొండరాయునిపాలెం, లింగసముద్రం గ్రామాలలో ఇన్‌చార్జి మండల వ్యవసాయాధికారి సీహెచ్ వీఎల్ దుర్గ పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు అందరూ తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా ప్రతి పంటను ఈ పంటలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. అదే విధంగా అధిక మోతాదులో వరి పంటలో యూరియా వేయడం వలన సమృద్ధిగా పెరిగి, తెగుళ్ల దాడులకు గురి అవుతుందని, ధాన్యం సరిగ్గా నిండకపోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఎరువులు కావాల్సిన రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు రేణుక, నజ్మా, దీప పాల్గొన్నారు.

# సాంసన్‌కు నివాళులర్పించిన మాదాసి




**జరుగుమల్లి, జనవరి 28, ప్రభాతవార్త**
వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో తనదైన శైలిలో చురుకుగా పని చేసిన అత్తింటి సాంసన్ తండ్రి అయిన అత్తింటి జాన్ ఆదరణ జ్ఞాపకార్థ కూడికకు మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మాదాసి మాట్లాడుతూ చురుకుగా పార్టీ కోసం పని చేసిన సాంసన్ కుటుంబానికి రాబోయే రోజులలో మంచి రోజులు వస్తాయని ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసితో పాటు మండల వైస్ ఎంపీపీ పులి బిక్షాలు, పాటిబండ్ల వేణుగోపాల్, దగ్గుమాటి శంకర్‌రెడ్డి, మురళీ, పులి మాలకొండయ్య, పాస్టర్ యోహాను, తదితరులు పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి సందర్భంగా దోర్నాల శ్రీప్రేమసాయి మందిరంలో

### విష్ణు సహస్రనామ పారాయణం



**పెద్దదోర్నాల, జనవరి 28, ప్రభాతవార్త**
భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురష్కరించుకుని గురువారం ఉదయం 9.30గంటలకు దోర్నాల పట్టణంలో శ్రీ ప్రేమ సాయి మందిరంలో విష్ణు సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించనున్నారు. మూడు పక్షాలు భీష్ముడు అంపశయ్య మీద ఉండి మాఘ మాసంలో వచ్చే శుద్ధ ఏకాదశి రోజు తమ శ్వాసను విడిచి కృష్ణ పరమాత్మలో లీనమయ్యారు. అంతటి మహాత్ములు అందించిన విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం చేయడం మోక్షదాయకం. కనుక ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విష్ణు సహస్రనామ పారాయణం చేసి దైవాశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ పవిత్ర కార్యక్రమం ద్వారా ఆధ్యాత్మిక శాంతి, మానసిక ప్రశాంతత లభిస్తాదని, భీష్మ పితామహుడి త్యాగం, భక్తిని స్మరించుకునే శుభదినమీదని వారు తెలిపారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## గొల్లపల్లి, కేశినేని పల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**త్రిపురాంతకం,జనవరి 28, ప్రభాతావార్త**
మండలంలోని గొల్లపల్లి మరియు కేశినేని పల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వెల్లంపల్లి గ్రామంలో వరి మరియు మొక్కజొన్న పంటలు పరిశీలించి పంటలు వేసిన ప్రతి రైతు రబీ సీజన్‌కు సంబంధించి పంట నమోదు చేపించు కోవాలి అని రైతులకు తెలియజేశారు. అదే విధముగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొనని వాళ్ళు ఉంటే తప్పనిసరిగా చేయించుకోవాలి అని తెలియజేశారు. అదేవిధంగా యూరియా నిల్వలు సమృద్ధిగా త్రిపురాంతకం మండలంలో ఉన్నాయి అని రైతులకు కావలసిన మేరకే యూరియా మాత్రమే తీసుకోగలరని, తొందరపడి యూరియా దొరకదని అధికముగా యూరియా కొని నిల్వలు చేసుకొనరాదు అని తెలియజేశారు. వరి పంటలో అధికంగా యూరియా వాడటం వలన ఆకు చుట్టూ పురుగు, అగ్గి తెగ్గులు ఉధృతి ఎక్కువ అయ్యి పంటలు దెబ్బ తింటాయని తెలియజేశారు. వరి పంటలో 3దఫలుగా యూరియా వెయ్యాలి అని ఒక్కో దఫాకు ఎకరానికి 35 కిలోల మెరకే వెయ్యాలి అని తెలిపారు. అదే విధముగా చిరు పొట్ట దశలో ఉన్నపుడు యూరియా బదులుగా అమోనియం సల్ఫేట్ మరియు పోటాష్ వేసుకోవాలి అని సూచించారు. మొక్క జొన్న సీడ్ పంటలు వేసిన ప్రతి రైతులు కంపెనీ ప్రతినిధులతో అగ్రిమెంట్ తప్పనిసరిగా చెపించుకోవాలి అని తెలిపారు. అదే విధముగా రబీ పంటలు వేసిన రైతులు పంట నమోదు చేపించు కోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు మంత్రు నాయక్, జాషువా మరియు గ్రామ రైతులు, పెద్దలు పాల్గొన్నారు.

## ఆకవీడులో జెండా మహోత్సవం

- అట్టహాసంగా నిర్వహించేందుకు ముమ్మర సన్నాహాలు



**రాచర్ల, జనవరి 28 ప్రభాతవార్త**
మండలంలోని ఆకవీడు గ్రామంలో ఫిబ్రవరి 2వ తేదీ సోమవారం శ్రీశ్రీశ్రీ చిన్నయ్య స్వాముల వారి జెండా మహోత్సవ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించేందుకు ధర్మకర్త పిక్కిలి రంగయ్య నాయుడు మరియు కమిటీ సభ్యులు ముమ్మరంగా కృషి చేస్తున్నారు. శ్రీ జీవనమూర్తి స్వామి ప్రథమ శిష్యుడైన చిన్నయ్య స్వామి జెండా మహోత్సవాన్ని కార్య నిర్వాహకులు గ్రామ ప్రజలు ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని విశేష కృషి చేస్తున్నారు. 2వతేదీ ఉదయం 8గంటలకు ధర్మకర్త రంగయ్య నాయుడు ఇంటి నుండి మరియు పావుకోళ్ల వాహనంతో స్వామివారి సన్నిధికి చేరి అచట గంధం పూజ గావించడం జరుగుతుందని, రాత్రి 12 గంటలకు అక్కడ నుండే స్వామి వారి వేదముల పెట్టెను ఊరేగింపుతో జండా దగ్గరకు తీసుకుని వెళ్లి జండా మహోత్సవం ఊరేగింపు జరపనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులను ప్రజలను ఆహ్లాదపరిచేందుకు ఒకటవ తేదీ రాత్రి 10గంటలకు చెంచులక్ష్మి ్మ పూర్తి నాటకం ఉంటుందని రెండవ తేదీ పెద్ద బండ పందెం నిర్వహించి గెలుపొందిన విజేతలకు దాతల సహకారంతో నగదు బహుమతులు అందివ్వడం జరుగుతుందన్నారు. మొదటి బహుమతి 1,00,116లు రెండవ బహుమతి రూ.75,116లు, మూడవ బహుమతి రూ.50,116లు, నాలుగో బహుమతి రూ.25,116లు దాత నిబ్బర గండ్ల పిచ్చిరామిరెడ్డి లక్ష్మీదేవి దంపతుల సహకారంతో అందిస్తామని ఐదవ బహుమతి రూ.20,116లు, కరిపిరెడ్డి రామిరెడ్డి సహకారంతో ఆరవ బహుమతి రూ.10,116లు కరిపిరెడ్డి రామిరెడ్డి సహకారంతో ఇస్తామన్నారు. బండ పోటీల్లో పాల్గొనదలచిన వారు రూ.1000లు ప్రవేశరుసును చెల్లించి నిద్రగండ్ల రామకృష్ణారెడ్డి, చిలకల బాల వెంకటరెడ్డి, వులాపు లింగన్న, బొల్లవరం బాల రంగారెడ్డి, పిక్కిలి చిన్న లింగయ్య, (8555974029,9676828926, 9515179210) సెల్ నంబర్లు సంప్రదించాలన్నారు. అదేవిధంగా భజన పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.40వేలు, రెండవ బహుమతి రూ.30వేలు, మూడవ బహుమతి రూ.20వేలు దాత కుంచాల గోవిందయ్య గారి కుమారుల సహకారంతో అందిస్తామని, కోలన్న పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.40వేలు, రెండవ బహుమతి రూ.30వేలు, మూడవ బహుమతి రూ.15వేలు, దాత కరిపిరెడ్డి రామిరెడ్డి సహకారంతో అందిస్తామని ఆసక్తి కలిగిన వారు రూ.500 చొప్పున ఎంట్రీ ఫీజు చెల్లించి డాక్టర్ పుల్లారెడ్డి, దుగ్గా పుల్లారెడ్డి, నాగం రాజు,తలారి గురువయ్య (7702974339,9121269094,9010560147 ,8106815121) సెల్ నంబర్లు సంప్రదించాలని వారు కోరారు. జెండా నిర్మాణానికి చెరుకూరి వెంకటరమణాచారి జెండా అలంకరణకు పిక్కిలి రంగయ్య నాయుడు ఆర్లగడ్డ విజయ కుమారులు సహకరించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఒకటి రెండు తేదీల్లో పంట వీర మహేశ్వర్ రెడ్డి, రమాదేవి దంపతులు సహకారంతో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. నాటక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పాట కచేరీలు, విడివిడి స్టేజీలపై జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతనికి ప్రజలు సహకరించాలని వారు కోరారు.

# గ్రీవెన్స్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



**పొన్నలూరు, జనవరి 28,ప్రభాతవార్త**
ప్రజలనుండి వచ్చే గ్రీవెన్స్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో గ్రీవెన్స్ సమస్యలపై మండల రెవెన్యూ సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే గ్రీవెన్స్ ఫిర్యాదులను, ఫిర్యాదు దారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ వారిని సమన్వయం చేసుకుంటూ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా సిబ్బంది తెలిపిన పలు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన సూచనలు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా ఆయా సమస్యలు పరిష్కరించే వరకు సిబ్బందిదే బాధ్యతని అన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో కొన్ని సమస్యలు తలెత్తుతాయని వాటిని జాగ్రత్తగా పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా రికార్డులలో ఇతరులు అని ఉన్న భూములను ప్రభుత్వం సరిచేసేందుకు అవకాశం ఇచ్చిందని దీనివల్ల అర్హులైన వారి సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.పుల్లారావు,డీటీ ఎం. స్రవంతి,ఆర్ ఐ శివ, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట ఎరువులను సాగు చేసుకోవాలి



**పొన్నలూరు, జనవరి 28 , ప్రభాతవార్త**
మండలంలోని విప్పగుంట, చౌట పాలెం, ఉప్పలదిన్నె గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి వి.వి.శేషమ్మ భూసార పరీక్షా ఫలితాల కార్డుపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా రసాయనిక ఎరువులు వాడాలని, పంటలు వేసేముందు పచ్చిరొట్ట ఎరువులు జనుము, జీలుగ, పిల్లిపెసర పంటలు వేసుకొని పూత సమయంలో భూమిలో కలియ దున్నుకుంటే భూసారం వృద్ధి చెంది కర్బన శాతం పెరిగి నేల సారవంతం అవుతుందని అన్నారు. భూసార పరీక్షా ఫలితాల కార్డు, నేల ఆరోగ్యం గురించి వివరించి వీటి ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, సేంద్రియ, జీవన ఎరువుల ప్రాముఖ్యతల గురించి వివరించారు. మండల వ్యవసాయాధికారి వి.రాము వ్యవసాయ పథకాలు,ఎ.పి.ఎఫ్.ఆర్ మొబైల్ యాప్ గురించి వివరించారు. అనంతరం నేల ఆరోగ్యం,భూసార పరీక్షా విధానం, ఫలితాల వివరణ, సమస్యాత్మక భూములను బాగు చేయుట, జీవన ఎరువుల కరదీపికలను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భారతి, పొన్నలూరు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఉన్నం కొండలరావు, వి.ఎ. ఎ.లు, ఎమ్.పి.ఇ.ఒ లు,ఐ. బ్రాహ్మిణి, ఎం.నాగరాజు, సుప్రజ ప్రియాంక, షేక్. నజీర్, ఏ. నాగమల్లేశ్వర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఏకీకృత కుటుంబ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి



**పొన్నలూరు, జనవరి 28 ,ప్రభాతవార్త**
ఏకీకృత కుటుంబ సర్వే చేపట్టడం వల్ల అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందు తాయని అందువల్ల ఈ సర్వేను జాగ్రతగా, త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడివో డాక్టర్ పి.సుజాత సిబ్బందిని ఆదేశించారు. పొన్నలూరు,సింగరబొట్లపాలెం, పైరెడ్డి పాలెం గ్రామ సచివాలయాలలో జరుగుతు ఏకీకృత కుటుంబ సర్వే ను బుధవారం ఆమె పరిశీలించారు.ఈ సర్వేలో ప్రజల నుండి సమగ్ర కుటుంబ, ఆర్థిక,సామాజిక,విద్యా ,ఉద్యోగ సంబంధ సమాచారం సేకరించడము ద్వారా సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా అందుతాయని అన్నారు. అదేవిధంగా అక్షర ఆంధ్ర కార్యక్రమం సంబంధించి విద్యా వాలంటరీ రిజిస్ట్రేషన్ మరియు లెర్నర్స్ రిజిస్ట్రేషన్ ప్రోగ్రెస్ పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.సచివాలయ సిబ్బంది ప్రతి రోజు రెండు సార్లు హాజరు ఇన్ టైంలో వేయాలని సర్వేలు,ఫీల్డ్ విజిట్లు కోసం బయటకు వెళ్లేటప్పుడు మూవ్మెంట్ రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేసి వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శులు గీత, నారాయణ, అరుణ కుమారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకార కుటుంబాల సంక్షేమమే ఎన్‌డీఏ ప్రభుత్వ ధ్యేయం

- బీజేపీ మజ్దూర్ సెల్ అధ్యక్షుడు ఖలీఫాతుల్లా భాష



**సింగరాయకొండ, జనవరి 28,ప్రభాతవార్త**
సముద్ర తీర ప్రాంతాల్లో నివసిస్తూ చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకార కుటుంబాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆల్ ఇండియా పోర్ట్ ట్రస్ట్ వర్కర్స్ ఫెడరేషన్ చైర్మన్, బీజేపీ మజ్దూర్ సెల్ అధ్యక్షుడు షేక్ ఖలీఫాతుల్లా భాష తెలిపారు. మండలంలోని పాకల తీర ప్రాంతంలోని పల్లెపాలెం వద్ద బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'మత్స్యకార భరోసా' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.మత్స్యకార కుటుంబాలకు విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. వాటిపై అవగాహన పెంచుకుని అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి మత్స్యకారులు సమైక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో కృష్ణపట్నం, మచిలీపట్నం వంటి ప్రధాన పోర్టుల అభివృద్ధికి ఎన్‌డీఏ ప్రభుత్వం యోజనాబద్ధంగా చర్యలు చేపడుతుండటం అభినందనీయమన్నారు. అలాగే ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీవ్రంగా నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థల సహకారంతో సహాయం అందించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.నెస్లే యాజమాన్యం వంటి సంస్థల సహకారంతో తుఫాను ప్రభావిత మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ జరగడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణపట్నం,మచిలీపట్నం పోర్టు ట్రస్టుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు వసూళ్లు చేయాలి

- ఎంపీడీవో శంకరరావు



**వలేటివారిపాలెం, జనవరి 28, ప్రభాతవార్త**
మండలంలోని చుండి సచివాలయంను ఎంపీడీవో వై.శంకరరావు బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఇంటి పన్ను వసూళ్లు, యుఎఫ్ఎస్ సర్వే, సిటిజన్ ఈకేవైసీ తదితర సర్వేలను పూర్తి చేయాలని ఆదేశించారు.సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని చెప్పారు. ఇంటి పన్నులు చాలా వెనుకబడి ఉందని, పబ్లిక్ అందుబాటులో ఉన్న సమయంలో ఇళ్ల వద్దకు వెళ్లి వసూళ్లు చేయాలని సిబ్బందికి ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఎంపీడీవో రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు గుర్తింపు కార్డులను పొందాలి



**వలేటివారిపాలెం, జనవరి2 8, ప్రభాతవార్త**
మండలంలోని మండలంలోని శాఖవరం రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తోందికార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి కేవీశేషారెడ్డి బుధవారం నిర్వహించారు. ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులందరూ రైతుసేవ కేంద్రం సిబ్బంది ద్వారా ప్రతి పంటను ఈ పంటలో నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు గుర్తింపు కార్డు కోసం రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వంశీకృష్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ వీకేఎస్‌పీ అధ్యక్షుడిగా రాచపూటి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం



**కనిగిరి, జనవరి 28, ప్రభాతవార్త**
కనిగిరి వాసవిక్లబ్ వీకేఎస్‌పీ అధ్యక్షుడిగా రాచపూటి వెంకటేశ్వర్లు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. మర్చంట్ అసోసియేషన్ భవనంలో జరిగిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలను మరింత విస్తరించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాల్లో క్లబ్ సభ్యులు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ గవర్నర్ వీ-207ఏ సూర్య సురేంద్ర హాజరయ్యారు. అలాగే వెలుగూరి చంద్రశేఖర్, రాచర్ల నరేష్, వనమా వెంకటేశ్వర్లు, చేవూరి యశ్వంత్, పైడిమర్రి సుబ్బయ్య, వెలుగూరి భాగ్యలక్ష్మీ, దేవకి సత్యవతి, మునగ శివలక్ష్మీ అయితే నాగమణి, కందుకూరి మహాలక్ష్మీ, తాళ్లూరి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

7_7.qxd 1/29/2026 12:08 AM Page 1



# అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలి



**రాచర్ల, జనవరి 28, (ప్రభాతవార్త**

గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎన్జీవో సంఘ ప్రతినిధులు కె అనోజీ రావు, ఐ ప్రేమ్ కుమార్ సిహెచ్ ఏలియా, వి బాలు జి డేనియేల్‌లు బుధవారం మండల ఎంపీడీవో ఎస్ వెంకట రామిరెడ్డిని కోరారు.ముఖ్యంగా దళిత కాలనీలో చాలా గ్రామాల్లో వివిధ రకాల సమస్యలు ఉన్నాయని,స్వయంగా లేదా సంబంధిత అధికారుల ద్వారా తెలుసుకొని విచారణ జరిపి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. దళిత కాలనీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని వాటిని కాలనీల అభివృద్ధికే వినియోగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దాతృత్వంలో దానగుణం పట్టుదలలో విక్రమార్కుడు మురళి

**(తల్లిదండ్రుల సమావేశంలో ఎండిఓ వెంకట్రామిరెడ్డి)**





**రాచర్ల ,జనవరి 28, (ప్రభాతవార్త**

దాతృత్వంలో దానగుణం పట్టుదల విక్రమార్కుడు అనురాగాలు ఆప్యాయతలు పంచే విషయంలో వధులు లేని ఆత్మీయుడు వార్డెన్ మురళి అని మండల ఎంపీడీవో ఎస్ వెంకట రామిరెడ్డి అన్నారు. అనుమలవీడు బీసీ బాయ్స్ హాస్టల్ లో బుధవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో ఉండే విద్యార్థుల విషయంలో మురళి తల్లి తండ్రిని మరిపించే ప్రేమ చూపిస్తాడని పిల్లలకు ఏదైనా ఆపద వస్తే 108 కన్నా ముందే పరిగెత్తి వారిని ఆపదనుండి తప్పిస్తాడని అన్నారు. నిత్యం విద్యార్థుల శ్రేయస్సుకు పాటుపడుతూ వారి ఆలనా పాలన చూస్తూ వారిలోనే తన వారిని చూస్తూ జీవితాన్ని గడుపుతున్నాడని అన్నారు. ఎన్నోసార్లు హాస్టల్ తనిఖీకి వచ్చానని, ఎప్పుడు చూసినా మనం చూసేదానికి అతను చేసే దానికి చాలా వ్యత్యాసం ఉంటుందని, ఇది అతనిలో ఉండే సద్గుణమని అన్నారు. ప్రభుత్వం మెనూ ప్రకారం భోజనం అందిస్తుందని కానీ మురళి మాత్రం ప్రభుత్వ మెనూ ఉపయోగించడని, తన సొంతగా తయారు చేసుకున్న మెనూ వాడి నిత్యం పిల్లలకు కోరిన వంటలను అందిస్తాడని, ఈ సందర్భంగా ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న అప్పు చేసిన పిల్లల కోర్కెలు వారి ఆకలి తీరుస్తూ నిత్యం వారితో ఉంటూ వారిలో గడుపుతూ తన జీవితాన్ని కొనసాగిస్తున్నాడని అలాంటి వార్డెన్ ఇలాంటి విద్యార్థులకు ఈ గ్రామానికి దక్కడం వారు చేసుకున్న అదృష్టం అన్నారు. సెలవుల్లో ఇంటికి రమ్మని విద్యార్థులను వారి తల్లిదండ్రులు కోరిన పిల్లలు మేము రాము సార్ తోనే ఉంటాము అంటున్నారంటే వార్డెన్ పనితీరు ప్రేమాభిమానాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. ఏబిసి డబ్ల్యూ ఓ డి హరి ప్రసాద్ మాట్లాడుతూ మురళి లాంటి వార్డెన్‌ను నేను చూడలేదని ప్రభుత్వ సొమ్ము ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయడని అదేవిధంగా పిల్లలకు ప్రభుత్వం అందించే సొమ్ముకు సంబంధించిన ఒక్క రూపాయి కూడా మురళి ముట్టుకునేవాడు కాదని అంత నిజాయితీ నీతి మురళిలో ఉందన్నారు. ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి శ్రేయస్సు ధ్యేయంగా మురళి పనిచేస్తున్నాడని అన్నారు. తల్లితండ్రులు మాట్లాడుతూ మేము లేకపోయినా ఆ కొరతను వార్డెన్ మురళి తీరుస్తున్నాడని అందుకు నిదర్శనం మా పిల్లల ప్రవర్తన వారి మాటలే అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఓవికెఎస్ కుమార్, ఉపాధ్యాయులు సుధాకర్, శివ, ప్రభాకర్, ఎడవల్లి వార్డెన్ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి సందర్భంగా బండ పందెం పోటీలు





**రాచర్ల, జనవరి 28 ప్రభాతవార్త**

మండలంలోని రామాపురం గ్రామంలో ఫిబ్రవరి 15 మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బండలాగుడు పందాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సిద్ది భైరవేశ్వర ఆలయ ధర్మకర్త మదిరె గుండారెడ్డి ఉప ధర్మకర్త అన్నపురెడ్డి వెంకట నారాయణరెడ్డి బుధవారం తెలిపారు. గిద్దలూరు శాసనసభ్యులు ఎం అశోక్‌రెడ్డి సౌజన్యంతో ఈ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. బండ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.30 వేలు మూడవ బహుమతి రూ.20 వేలు, కోలన్న పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.15వేలు రెండో బహుమతి రూ.10వేలు దాతల సహకారంతో అందిస్తామని, నాటక ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కూడా వారు తెలిపారు.

## పొగాకు బ్యారెన్లు దగ్ధం



**వలేటివారిపాలెం, జనవరి 28, (ప్రభాతవార్త**

మండలంలోని చుండిలో రెండు పొగాకు బ్యారన్ ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో బుధవారం దగ్ధం అయ్యాయి.గ్రామానికి చెందిన ఇరపని మాలకొండయ్య , ఇరపని రమణయ్యలకు సంబంధించిన రెండు బ్యారన్‌లలో ఆరుదల దశలో కర్ర జారి మొద్దుగొట్టం మీద పడడంతో మంటలు చెలరేగి రెండు బ్యారన్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు పది లక్షల మేర నష్టం వాటినట్లు ఇరపని మాలకొండయ్య, రమణయ్యలు తెలిపారు.

## దివ్యాంగుల ట్రైసైకిల్ కేంద్రాన్ని పున:ప్రారంభించండి

**- దివ్యాంగుల సంఘం జాతీయ అధ్యక్షుడు కాలేషా**



**కందుకూరు జనవరి 28, (ప్రభాతవార్త**

నెల్లూరు జిల్లాలోని దివ్యాంగుల మూడు చక్రాల సైకిళ్ల ఉత్పత్తి మరియు శిక్షణ కేంద్రాన్ని (ట్రైనింగ్ కమ్ ప్రొడక్షన్ సెంటర్) పున:ప్రారంభించాలని నవ్యాంధ్ర దివ్యాంగుల హక్కుల సేవా సమితి జాతీయ అధ్యక్షుడు షేక్ కాలేషా బుధవారం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.ఈ మేరకు రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు మరియు వయో:వృద్దుల సహాయసంస్థ చైర్మన్ గుడిపూటి నారాయణస్వామికి వినతిపత్రం అందచేశారు. గత కొంత కాలంగా ఈ కేంద్రం పలు కారణాల దృష్ట్యా పనిచేయడం లేదు. దీంతో దివ్యాంగులకు అందించే మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ నిలిచిపోయింది. గతంలో ఈ కేంద్రం ద్వారా దివ్యాంగులకు అవసరమైన ట్రైకల్స్‌ను తయారుచేసి రాయలసీమ,కోస్తాజిల్లాలోని దివ్యాంగులకు అందించేవారు.ఇటీవల కాలంలో ప్రభుత్వ అశ్రద్ధ కారణంగా ఈ కేంద్రం పనిచేయడంలేదు. ఈ నేపధ్యంలో ఈ కేంద్రాన్ని పున:ప్రారంభించాలని కాలేషా విజయవాడలో చైర్మన్‌ని కలిసి విజ్ఞప్తిచేశారు. తద్వారా ఈ కేంద్రానికి పూర్వవైభవం చేకూర్చాలని దివ్యాంగులకు ఇబ్బందులు తొలగించాలని కోరినట్లు ఆయన తెలిపారు.ఈ విషయంలో చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు కాలేషా తెలిపారు.

## రబీ సీజన్‌లో రైతులు తప్పనిసరిగా ఈ పంటను నమోదు చేయించుకోవాలి



**సంతనూతలపాడు, జనవరి 28, (ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలంలోని గురవారెడ్డి పాలెం, రుద్రవరం గ్రామాలలో బుధవారం నాడు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంతనూతలపాడు మండల వ్యవసాయాధికారిణి పి.పావని మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో పంటలు వేసిన ప్రతి ఒక్కరు ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 25 ఈ పంట నమోదుకు ఆఖరు తేదీ అని పావని పేర్కొన్నారు. రైతులందరూ 11 అంకెల పార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ కలిగి ఉండాలని, ఇంకా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతులు ఉంటే ఎవంటనే గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం వారు వ్యవసాయ శాఖ ద్వారా అందించే పథకాలు పొందాలంటే ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తెలిపారు. మైనంపాడు గ్రామంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చేస్తున్న ఈ పంట నమోదును మండల వ్యవసాయ అధికారిణి పావని ఈ సందర్భంగా పరిశీలించారు. మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ ఈ పంట నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని, అదే విధంగా యాండ్రాయిడ్ మొబైల్ కలిగి ఉన్న ప్రతి రైతుకి ఏపీ ఎయిమ్స్ ఫార్మర్ యాప్ డౌన్లోడ్ చేయాలని, గ్రామ వ్యవసాయ సహాయకుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కేవీ సుబ్బారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు డి.సాయి కృష్ణ, వి.బాలసుబ్రహ్మణ్యం, జి.హరికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగపరుచుకోవాలి

**సంతనూతలపాడు, జనవరి 28, (ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం ఎండ్లూరు డొంక వద్ద గల జిల్లా స్థాయి మహిళా ప్రాంగణంలో నిరుద్యోగ మహిళలకు జరగనున్న ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగపరుచుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జే.రవితేజ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 15నుంచి 45ఏళ్ల లోపు నిరుద్యోగ మహిళలు అందరూఈ ఉచిత శిక్షణను సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం 9963005209 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# కరువు పని బకాయి రూ.740 కోట్లు విడుదల



ఉపాధిపనిచేస్తున్న కూలీలు (ఫైల్ పోటో)

**కందుకూరు జనవరి 28, (ప్రభాతవార్త**

2025-26 ఏడాది ఉపాధి హామీపథకంకు సంబందించి రాష్ట్రంలో పెండింగ్ నిధులుకు గానూ సుమారు రూ.740కోట్లు విడుదలైనాయి.దీంతో గత ఏడాది సెప్టెంబరు నుంచి రావాల్సిన నిధులు చెల్లింపుకు మార్గమం సుగమమైంది. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.480.87 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 259.13 కోట్లుగా పేర్కొన్నారు.గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నాలుగో విడతలో మొదటి ట్రెంచి కింద ఈ నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేశాయి.దీంతో గత కొంతకాలంగా పనులు చేసిన గుత్తేదారులుకు ఊరట కలగనుంది.

## సీఎంని కలిసిన చదలవాడ



**కందుకూరు జనవరి 28, (ప్రభాతవార్త**

నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిది దళితనేత చదలవాడ కొండయ్య ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.మంగళగిరి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్ లో పాల్గొన్న సీఎంను కలవడం తనకు సంతోషదాయకమన్నారు.ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ నిరాడంబరత పలువురికి ఆదర్శమన్నారు.

## రోడ్డుప్రమాదాల సాక్షులుకు ప్రభుత్వం భరోసా

**- రూ.25వేల పారితోషికం, ప్రశంసాపత్రం అందచేత**

**- అండగా గుడ్ సమారిన్ చట్టం - ఆర్టీవోనాగలక్ష్మి**



**కందుకూరు జనవరి 28, (ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాలు సందర్భాలలో ప్రత్యక్షసాక్షులకు ప్రభుత్వం ప్రధాత చట్టం (గుడ్ సమారిటన్‌ల) ద్వారా భరోసా కల్పిస్తుందని కందుకూరు ఆర్టీవో నాగలక్ష్మి తెలిపారు. ఈ చట్టం ద్వారా సాక్షులుకు రూ.25వేల నగదుప్రోత్సాహం, ప్రశంసాపత్రంతోపాటు రక్షణ కల్పిస్తుందన్నారు. ఈ మేరకు ఇందుకు సంబందించిన గోడపత్రికను బుధవారం ఆమె కందుకూరులో ప్రదర్శించారు. 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమం సందర్భంగా ఆమె పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు వైద్యశాలల ఆవరణలో ఈ చట్టం గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రత్యక్షసాక్షులలో ఎక్కువ మంది పలు అపోహల కారణంగా సమాచారం ఇవ్వడానికి నిరాకరిస్తున్నట్లు తెలిపారు. దానికి కారణం ముందు ముందు హాస్పిటల్,పోలీసులు,కోర్టుల నుంచి విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందన్న భయమేనని ఆమె పేర్కొన్నారు.ఇప్పుడు ఇటువంటి భయం అవసరం లేదన్నారు.తాజాగా పలు సంస్థల ప్రభుత్వాల అధ్యయనాలు సూచనల అనంతరం కోర్టు ఒక ప్రత్యేక చట్టం అమలులోకి తెచ్చినట్లు తెలిపారు. పమాదాల బారిన పడిన వారికి తమ వంతు సహాయం ధైర్యంగా అందిస్తే ప్రభుత్వం నుండి సంపూర్ణ మద్దతు, రక్షణ ఉంటుందన్నారు.దీనినే గుడ్ సమారిటన్ లా అంటారని తెలిపారు.అదేవిధంగా రహదారి ప్రమాద బాధితులకు సహాయం చేసిన వ్యక్తులకు ప్రభుత్వం రూ.25 వేల రూపాయలు పారితోషకంగా మంజూరుచేయనుందన్నారు.అదేవిధంగా వారి సేవలు గుర్తిస్తూ వారికి ఒక ప్రశంసాపత్రం అందచేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డా ఇంద్రాణి, కోటిరెడ్డి నర్సింగ్ హోం డాక్టర్ సాకేత్ మరియు ఆర్టీసీ ఎంఎఫ్ మరియు రవాణాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన



**యర్రగొండపాలెం, జనవరి 28, (ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు బుధవారం యర్రగొండపాలెం సీఐ కే.అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డుభద్రత నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. యర్రగొండపాలెం పట్టణంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం వద్ద జరిగిన సమావేశంలో కూడలి, బ్లాక్ స్పాట్స్, యాక్సిడెంట్లు జరిగే ఏరియాల వద్ద ప్రజలకు, వాహనచోదకులకు అవగాహన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, జాతీయ రహదారిపై రోడ్డు భద్రత, రక్షణ, అతి వేగం వంటి విషయాలపై సంకేత బోర్డులతో అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే ప్రమాదాల్లో తలకు తీవ్రగాయాలై మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వామనం నడపాలని సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎక్కువ స్పీడు వెళ్లరాదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం బ్రేక్ ఇన్‌స్పెక్టర్ మాధవరావు, ఎస్సై పి.చౌడయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వెలుగు, డీఆర్‌డీఏల శాఖలపై సమీక్షించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, జనవరి 28, (ప్రభాతవార్త**

ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో బుధవారం నాడు సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని వెలుగు, డీఆర్‌డీఏశాఖల అధికారులతో ఆయా శాఖల అభ్యున్నతిపై ఎమ్మెల్యేన యవిజయ్‌కుమార్ సమీక్షించారు. ఈ కార్యక్రమం లోసంతనూతలపాడు, మద్దిపాడు,నాగులుప్పలపాడు, చీమకుర్తి,మండలాల వెలుగు ఏపీఎంలు బాబురావు, కాకుమాను సుబ్బారావు, బత్తుల నరేంద్ర కుమార్, కే.రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూపు-2 ఫలితాల్లో రాణించిన పంచాయతీ కార్యదర్శి ఫణికుమార్



**సంతనూతలపాడు, జనవరి 28, (ప్రభాతవార్త**

ఏపీపీఎస్సీ గ్రూపు-2 ఫలితాల్లో సంతనూతలపాడు మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న కంచు ఫణికుమార్ ఏఎస్ఓ(లెజిస్లేచర్) గా ఎంపికయ్యారు. ఫణికుమార్ సంతనూతలపాడు మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గత 16 నెలల నుండి పని చేస్తున్నారు. ఈనెల 28వ తేదీన బుధవారం నాడు ప్రకటించిన గ్రూపు-2 ఫలితాల్లో కంచు ఫణికుమార్ ఏఎస్ఓ(లెజిస్లేచర్)గా ఎంపికయ్యారు. కంచు ఫణికుమార్ స్వస్థలం చీమకుర్తి. కంచు కోటేశ్వరరావు పద్మావతిల కుమారుడు ఫణికుమార్. వీరికి ఒక కొడుకు ఒక కుమార్తె కలరు. ఫణికుమార్ చివరి వారు. సంతనూతలపాడు మండల ఫరిషత్ అభివృద్ధి అధికారి డి.సురేష్‌బాబు, మండల డిప్యూటీ ఎంపీడీఓలు అరుణకుమారి, పి.రవికుమార్, పలువురు పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రూపు-2 కు ఎంపికైన ఫణికుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## యుఎఫ్ఎస్ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో సురేష్‌బాబు



**సంతనూతలపాడు, జనవరి 28, (ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామ సచివాలయంను బుధవారంనాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు సందర్శించి,యుఎఫ్ఎస్ సర్వే అక్షరాంధ్రం కార్యక్రమం సంబంధించి వాలంటరీ రిజిస్ట్రేషన్ లెర్నర్స్ రిజిస్ట్రేషన్ ప్రోగ్రెస్‌ను పరిశీలించారు. సచివాలయం సిబ్బందికి ఎంపీడీవో సురేష్‌బాబు ఈ సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంగమూరు పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్.ప్రతాప్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పులిదాడి బాధితులకు పరిహారం అందజేసిన అటవీశాఖ అధికారులు



**యర్రగొండపాలెం, జనవరి 28, (ప్రభాతవార్త**

యర్రగొండపాలెం మండలంలోని పాలుట్ల అటవీ ప్రాంతానికి చెందిన గ్రామంలో గత రెండు నెలల క్రితం పెద్దపులి దాడిలో చనిపోయిన ఆవుల బాధిత రైతులకు నష్టపరిహారంగా ఒక్కొక్కరికి రూ.35000 చొప్పున చనిపోయిన ఆవులకు రూ.1,05,000 డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ మార్కాపురం వారు మంజూరు చేశారు. ఈ చెక్కులను ఆవుల బాధితులైన దేశావత్ బస్సే నాయక్, కడుముల అంకన్న, కరంతోటి సేవనాయక్‌లకు పట్టణంలో ఫారెస్టు కార్యాలయం నందు మంగళవారం జరిగిన కార్యక్రమంలో గంజివారిపల్లి ఫారెస్టు అధికారి యు.సూర్య నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని బాధితులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలుట్లలో గత మూడు నెలల క్రితం తిరిగిన పులి సంచారం ఇప్పుడు లేదని, అటవీ గ్రామాల సమీపంలో అక్కడక్కడ చిరుత పుల్లల సంచారం ఉందని ఆయన తెలిపారు. వన్య ప్రణాల సంరక్షణకు అన్ని రకాలైన చర్యలు గైకొంటున్నామని, కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నామని ఆయన తెలిపారు. వచ్చే వసవి కాలంలో అడవిలో నిప్పు పెట్టకుండా అవగాహన కల్పించేందుకు అటవీ సమీప గ్రామాల్లో గోడ ప్రతికలను అతికించినట్లు తెలిపారు. అదే విధంగా అటవీ జంతువుల వలన ఎవరికైన నష్టం జరిగినట్లయితే వెంటనే అటవీ శాఖ వారికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ ఎన్.రోశయ్య పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవర జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల





**కొమరోలు, జనవరి 28, (ప్రభాతవార్త**

కొమరోలు మండలంలోని పొట్టిపల్లె గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవానికి బుధవారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు మేళతాళాలతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు చాలా సంవత్సరాల తర్వాత ఈ దేవర మహోత్సవం జరగడం చాల సంతోషంగా ఉందని, యువత ముందుకు వచ్చి ప్రతి సంవత్సరం జరుపుకొని పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం పొందాలని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డిని అనపశేఖర్ కుటుంబ సభ్యులు, దేవర కమిటీ సభ్యులు గ్రామస్థులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎడమకల్లు సొసైటీ బ్యాంకు చైర్మన్ బిజ్జం రవీంద్రనాథ్ రెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డి, మారి శ్రీనివాసులు , మాజీ సర్పంచ్ రంగస్వామి, దాసరి హరినాథ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదివారం అంకమ్మతల్లి పారాయణం



**కందుకూరు జనవరి 28, (ప్రభాతవార్త**

కందుకూరు పట్టణంలోని శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ఫిబ్రవరి 1న ఆదివారం లలితా సహస్రనామ పారాయణమనే ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించనున్నారు.మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయం 9గll నుంచి సోమవారం ఉదయం 9 గంll వరకు 24 గంటలపాటు సామూహిక అఖండ ఏకాన్విక లలితా సహస్రనామ పారాయణం జరుగునని ఆలయ అధికారి కార్తీక్ తెలిపారు. కావున ఈ కార్యక్రమాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు ఆలయాదికారిని సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు.

## ఉతతమ ఎంఈఓ అవార్డు గ్రహీతకు చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యుల సన్మానం



**యర్రగొండపాలెం, జనవరి 28, (ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లాలో 77 వ గణతంత్రవ వేడుకల సందర్భంగా అవార్డులు పొందిన యర్రగొండపాలెం మండల విద్యాశాఖాధికారి పి.ఆంజనేయులు, జిల్లా ఉత్తమ ఎంఈఓగా అవార్డును మార్కాపురం జిల్లా కలెక్టర్ మీదుగా అందుకున్నారు. వీరు చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులుగా ఉండి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాంటి వ్యక్తి పురస్కారాలు ఎన్నో పొందాలని ఆశిస్తూ జిల్లా ఉత్తమ అవార్డు పొందిన నేపథ్యంలో చైతన్య జ్యోతి ఫ్రెడ్స్ సర్కిల్ సభ్యులందరూ ఎంఈఓ ఆంజనేయులను శాలువా, పూలమాలలతో సత్కరించారు. అదే విధంగా జిల్లా ఉత్తమ సీఆర్ఎంటీ గా అవార్డు పొందిన టి.కోటేశ్వరరావును సంస్థ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైతన్య జ్యోతి సభ్యులు వి.కోటేశ్వర్లు, టి.వీరాచారి, ఏ.నాగయ్య, అన్నం రాజమురళి కృష్ణ, సీహెచ్ మల్లిఖార్జున, మల్లిపెద్ది రవీంద్రబాబు, పబ్బిశెట్టి రవి, బాబుల్ నాయక్, కే.పిచ్చయ్య, షేక్ మహబూబ్ భాష, షేక్ ఇమ్రాన్, దమామ్ శ్రీను, జ్యోతి ప్రసాదరావులు పాల్గొన్నారు.

## గ్రూపు - 2 ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్ పోస్టు సాధించిన అంబవరం యువకుడు




**సీఎస్‌పురం, జనవరి 28, (ప్రభాతవార్త**

సీఎస్‌పురం మండలంలోని అంబవరం గ్రామానికి చెందిన చెవుల నవీన్ యాదవ్ బుధవారం వెలువడిన గ్రూపు-2 పరీక్ష ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్ పోస్టును సాధించారు. చెవుల నవీన్‌యాదవ్ వెలిగండ్ల మండలంలో అటవీ శాఖలో బీట్ ఆఫీసర్‌గా పని చేస్తూ గ్రూపు-2 పరీక్షలు రాశారు.ఈ నేపధ్యంలో బుధవారం వెలువడిన గ్రూపు-2 పరీక్ష ఫలితాలలో విజయం సాధించి డిప్యూటీ తహసీల్దార్ పోస్టును సాధించారు.

# ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం



**సీఎస్‌పురం, జనవరి 28, (ప్రభాతవార్త**

వెలిగండ్ల ఐసీడీవెస్ ప్రాజెక్టు పరిధిలోని సీఎస్‌పురం మండలంలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న కే.దేవకృపావరం, డేటా ఎంట్రీ ఆపరేటర్ సయ్యద్ రసూల్ ఇరువురు 2025 సంవత్సరానికి ఉత్తమ పనితీరు కనపరిచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జేసీ పులి శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం సీఎస్‌పురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ అవార్డు గ్రహీతలను సీడీపీవో షేక్ ఆషాబేగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సీడీపీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉద్యోగ విధులను అంకితభావంతో నిర్వర్తించి, ప్రశంసలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ సూపర్‌వైజర్ వి.సరళారెడ్డి, రఫియా, పెద్దక్క, మండలంలోని అంగన్‌శాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నన్నారి తయారీపై శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలి

**- ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట ప్రసాద్**



**పెద్దదోర్నాల, జనవరి 28, (ప్రభాతవార్త**

నన్నారి తయారీలో శిక్షణ పొంది నైపుణ్యత సాధించి ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కే.వెంకట ప్రసాద్ పిలుపునిచ్చారు. దోర్నాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో బుధవారం గిరిజనులకు నన్నారి తయారీ ఉచిత నైపుణ్య అభివృద్ధి శిక్షణ, స్వయం ఉపాధి సంస్థల అభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 30 రోజుల పాటు గిరిజనులకు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కే.వెంకట ప్రసాద్ మాట్లాడుతూ అటవీ ప్రాంతాలలో సహజంగా లభించే నన్నారిని శాస్త్రీయ పద్దతిలో ప్రాసెసింగ్ చేసే ప్కఇయను శిక్షణలో నేర్పిస్తారని,ఈ సదవకాశాలను ఉపయోగించుకుని ఉపాధి మెరుగుపరుచు కోవాలన్నారు. వెదులు బొంగుల ద్వారా వస్తువుల తయారు చేసే శిక్షణ, ఉసిరికాయల ద్వారా ఆమ్లా క్యాండీ స్వీట్ తయారీ, మిరప పొడి ప్రాసెసింగ్ యూనిట్ల శిక్షణ వంటి వాటిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శుద్ధి విధానాలు, ప్యాకేజింగ్, మార్కెటింగ్ వంటిఅంశాలలో నిపుణుల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని చిన్న స్థాయి పరిశ్రమలుగా ఉత్పత్తులను మార్చితే గిరిజనులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మధుసూదన్‌రావు, ట్రైనింగ్ రిసోర్సు పర్సన్ ఇందు, డేవిడ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ లక్ష్మయ్య, చెంచుగిరిజనులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న జరగనున్న దేశ వ్యాప్త సమ్మె నోటీసు ఇచ్చిన కార్మిక సంఘాలు



**కొనకనమిట్ల, జనవరి 28, (ప్రభాతవార్త**

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వివిధ డిమాండ్లను పరిష్కరించాలని దేశ వ్యాప్తంగా సీఐటీయు ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపు నిచ్చింది. నేపథ్యంలో బుధవారం పొదిలిలో ని పలు ప్రభుత్వ కార్యాలయాల అధికారులకు సమ్మె నోటీసులు వివిధ రంగాలకార్మికులు అందించారు. ఎంఈఓ కార్యాలయంలో వరికుంట్ల వినోద్ రాజ్, బండి కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో యుపీహెచ్‌సీలో ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులు, ఎఫ్‌సీఐ గోడౌన్‌లో సివిల్ సప్లమ్ వామాలీలు ఆయా అధికారులకు సమ్మె నోటీసులు అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు ఎన్.వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎంఈఓ రమాదేవి, మెటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌లకు సన్మానం



**దర్శి, జనవరి 28, (ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలు అందుకున్న దర్శి ఎంఈఓ రమాదేవిని, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పి.రవికుమార్‌ని దర్శి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు బుధవారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాద్, ఎంఈఓ-1 కే.మాలకొండయ్య, కన్వీనర్ ధనిరెడ్డి వెంకటరెడ్డి, అధ్యక్షులు చీదెళ్ళ బసవయ్య, ప్రధాన కార్యదర్శి గొర్రెపాటి వేణు, కోశాధికారి చింతా తిరుపతిరెడ్డి, విద్యా డైరక్టర్ ఎస్‌కే ఖాదరక్ మస్తాన్, హెల్త్ డైరక్టర్ సుశీల, ఎమర్జెన్సీ మెంబర్ రోశారావు, సంస్థ డైరక్టర్స్ అన్నవరపు వెంకటేశ్వర్లు, నంబూరి వెంకటరావు, సంస్థ సభ్యులు ఎస్ఎన్‌సీహెచ్ సుబ్బారావు, వాకిచర్ల చక్రధారి, ఎస్‌కే కబీర్, జి.గురు ప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

8_8.qxd 1/29/2026 12:09 AM Page 1



## దద్దాల సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి 20 కుటుంబాలు

### - టీడీపీకి షాక్




**కనిగిరి, జనవరి 28, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇటీవల టీడీపీలో చేరిన కనిగిరి మండలం లింగారెడ్డిపల్లి(చిన్న అలపాడు), కొత్తపల్లి గ్రామాలకు చెందిన సుమారు 20 కుటుంబాలు మంగళవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ లో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ సమక్షంలో వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు సంగటి మహేంద్రరెడ్డి, చందానర్సా రెడ్డి, మండాది కృష్ణారెడ్డి, కొండా శ్రీనివాసులు, చిలంకూరు కొండల్‌రెడ్డి, శీలం శివారెడ్డి,అలాగే మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి హాజరయ్యారు. దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పార్టీలో చేరిన కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల విశ్వాసంతోనే తాము పార్టీలో చేరుతున్నామని చేరిన కుటుంబాలు తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, హామీల అమలులో నిర్లక్ష్యం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో శెట్టిపల్లి బాలకొండయ్య, శెట్టిపల్లి కొండయ్య, సంగటి వెంకటేశ్వర్లు, రేణిమడుగు నరసింహులు, పల్ల శ్రీనివాసులు, చింతం మాలకొండయ్య, నగరికంటి చెన్నయ్య, పాపా కొండయ్య, సంగటి బాబు, సంగటి కొండారెడ్డి, కుప్పనగిరి లక్ష్మీరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ చేరికతో కనిగిరి నియోజకవర్గ రాజకీయలలో వైఎస్సార్‌సీపీకి మరింత బలం చేకూరిందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## పామూరు ఇనిమెర్లలో వైసీపీకి భారీ షాక్

### - టీడీపీలోకి 300 కుటుంబాల భారీ చేరిక




**పామూరు, జనవరి 28, ప్రభాతవార్త**

పామూరు మండలం ఇనిమెర్ల గ్రామంలో రాజకీయంగా కీలక మార్పు చోటు చేసుకుంది. వైసీపీకి చెందిన సుమారు 300 కుటుంబాలు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఇనిమెర్ల గ్రామ సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీ నారాయణరెడ్డి 300 కుటుంబాలతో గ్రామం నుండి భారీగా బయలుదేరి కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. ఈ భారీ చేరిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్వయంగా హాజరై చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గ్రామ సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ బొమ్మన శ్రీనివాసులురెడ్డి, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దుగ్గిరెడ్డి జీవన్‌రెడ్డి, అలాగే 8 మంది వార్డు సభ్యులు ఉన్నారు. గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని, గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం టీడీపీ చేపడుతున్న కార్యక్రమాలపై నమ్మకంతోనే ఈ చేరికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇనిమెర్ల గ్రామంలో జరిగిన ఈ భారీ చేరికతో పామూరు మండల రాజకీయ సమీకరణాల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చర్చిస్తున్నాయి.

## గ్రూపు-2లో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికైన పిల్లి వెంకట గౌతమి



**వెలిగండ్ల, జనవరి 28, ప్రభాతవార్త**

ఎన్జీఓల సంఘం అధ్యక్షులు, ఏఎస్ఓ పిల్లి వెంకటరమణారెడ్డి కుమార్తె పిల్లి వెంకట గౌతమి గ్రూపు-2 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి డిప్యూటీ తహసీల్దార్ పదవిని పొందడం గర్వకారణంగా నిలిచింది. ప్రస్తుతం ఆమె వెలిగండ్ల తహసీల్దార్ కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. తన కృషి, పట్టుదలతో సాధించిన ఈ విషయానికి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెకు మేనమామ గాయం తిరుపతిరెడ్డి(మాజీ మండల పార్టీ అధ్యక్షులు, హనుమంతునిపాడు- క్లస్టర్ ఇన్‌ఛార్జి) శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. పిల్లి వెంకట గౌతమి సాధించిన ఈ విజయంతో కనిగిరి ప్రాంతానికి గౌరవం దక్కిందని స్థానికులు అభినందిస్తున్నారు.

## ఉత్తమ సేవా పురస్కార గ్రహీత ఖాశింపీరాకు ఘన సన్మానం



**కనిగిరి, జనవరి 28, ప్రభాతవార్త**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అందజేయబడే ఉత్తమ సేవా పురస్కారాలలో భాగంగా మార్కాపురం జిల్లా పరిధిలో ఇంటర్మీడియట్ విద్యా విభాగం నుంచి ఉత్తమ సేవా పురస్కారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కనిగిరిలో కెమిస్ట్రీ అధ్యాపకులుగా సేవలందిస్తున్న ఎస్‌కే కాశీం పీరా అందుకున్నారు. ఈ పురస్కారానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా ప్రధానం చేశారు. పురస్కారం అందుకున్న సందర్భంగా బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.రమణారెడ్డి అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కాశీంపీరా విద్యా రంగంలో అందిస్తున్న సేవలను ప్రశంసించారు. అనంతరం దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పద్మజ, రవీంద్ర, హనుమంతరావు, రామరాజు, కోటి సాహెబ్, సురేష్, నాగమణి, గురవమ్మ, వెంకటరాజు, చెన్నకేశవులు, మునుస్వామి, సాయి, ప్రమోద్, మార్తమ్మ, వెంకట సురేష్, తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. కాశీం పీరా సాధించిన ఈ గౌరవం కనిగిరి విద్యా వర్గాలకు గర్వకారణమని సభలో పలువురు పేర్కొన్నారు.

## మాజీ సైనికులకు 'వీర పరివార్ సహాయత యోజన' అవగాహన



**కనిగిరి, జనవరి 28, ప్రభాతవార్త**

మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మాజీ సైనికులకు వీర్ పరివార్ సహాయత యోజన-2025 పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవల అథారిటీ ప్రారంభించిన ఈ పథకం రక్షణ సిబ్బంది, మాజీ సైనికులు, వారి కుటుంబాలకు న్యాయ సహాయం అందించేందుకు ఉద్దేశించిందన్నారు. న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సేవల వివరాలను తెలిపారు. న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ కుటుంబ ఆస్తి, భూమి వివాదాలు, గృహ సమస్యల వంటి చట్టపరమైన అంశాల్లో కోర్టు పక్రియలను అనుసరించడం మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహించిన సైనికులకు కష్టసాధ్యమవుతుందని చెప్పారు. అలాంటి వారికి ఈ పథకం ఉపయోగకరమని వివరించారు. న్యాయ సేవల అథారిటి ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబరు 15100, ఆన్‌లైన్ న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరక్టర్ మంద్రు రమేష్‌బాబు, మాజీ సైనికులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న పది విద్యార్థులకు శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ టాలెంట్ టెస్టు



**కనిగిరి, జనవరి 28, ప్రభాతవార్త**

శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కోసం టాలెంట్ టెస్టును ఫిబ్రవరి 1న కనిగిరి గవర్నమెంట్ బాలుర హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్, డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి మంగళవారం తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు. విద్యార్థుల్లో పోటీ పరీక్షల పట్ల ఆసక్తి పెంపొందించడం, వారి మేధస్సును వెలికితీయడం ఈ టెస్టు ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమం కూడా ఉండనుందని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనాలని ఫౌండేషన్ తరుపున విజ్ఞప్తి చేశారు.

## చిరు వ్యాపారి కుమారుడికి గ్రూపు-2 ఉద్యోగం



**కొనకనమిట్ల, జనవరి 28, ప్రభాతవార్త**

పొదిలి పట్టణానికి చెందిన షేక్ బికారి సాహెబ్ అనే కూల్ డ్రింక్ దుకాణ దారుని కుమారుడు షేక్ అర్షద్‌కు గ్రూపు-2 ఫలితాల్లో ఏఎస్ఓ(జీఏడీ) ఉద్యోగానికి ఎంపికయ్యారు. 30 ఏళ్లుగా కూల్ డ్రింక్ దుకాణాన్ని నడుపుకుంటూ జీవనం సాగిస్తూ కుమార్ని ఎంతో కష్టంతో చదివించుకున్నాడు. తండ్రి కష్టానికి తగ్గట్టుగా బాధ్యతతో మొక్కవోని దీక్షతో అర్షద్ చదివాడు. తాజాగా విడుదలైన గ్రూపు-2 ఫలితాల్లో ఏఎస్ఓగా ఎంపికయ్యారు. దీంతో షేక్ బికారి సాహెబ్ ఇంట్లో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఆనందంలో మునిగిపోయారు. ఉద్యోగం సాధించి బికారి కుమారుడు అర్షద్‌ను మిత్రులు, పలువురు అభినందించారు.

## సమగ్ర సస్య రక్షణ పద్ధతులపై శిక్షణ



**దర్శి, జనవరి 28, ప్రభాతవార్త**

రెండవ రోజులో భాగంగా వివిధ పంటలలో సమగ్ర సస్య రక్షణ పద్ధతులపై మానవ వనరుల శిక్షణా కార్యక్రమాన్ని కేంద్రీయ సమగ్ర సస్య సంరక్షణ కేంద్రం, విజయవాడ వారి సౌజన్యంతో కేవీకే హెడ్ డాక్టర్ జి.రమేష్‌ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రైతులు ముఖ్యంగా రసాయన మందుల కొనుగోలు, వాటి వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆత్మ డైరక్టర్ రత్న మంజుల, డాక్టర్ కే.వీరయ్య చౌదరిలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కేవీకే దర్శి హెడ్ డాక్టర్ జి.రమేష్,అనిల్ కుమార్, ఏపీపీఓ(డబ్ల్యూఎస్), కేంద్రియ సమగ్ర సస్య సంరక్షణ కేంద్రం, విజయవాడ, వివిధ శాఖల అధికారులు, ఏవో రాధా రైతులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి నైపుణ్య అభివృద్ధిపై అవగాహన



**దర్శి, జనవరి 28, ప్రభాతవార్త**

దర్శిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఈ నెల 30వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిరుద్యోగులకు ఉపాధి నైపుణ్యం అభివృద్ధిపై అవగాహన కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి నుండి ఆపై చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా దళిత బహుజన రిసోర్సు సెంటర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన సంబంధిత అధికారులతో వివిధ రకాల చేతి వృత్తులు పరిశ్రమలపై స్కిల్ డెవలప్‌మెంట్ పై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడుతుందని దర్శి ఏరియా కోఆర్డినేటర్ నాగమణి తెలిపారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని అనేక గ్రామాలలో ఉన్న నిరుద్యోగులు అందరూ యువతీ, యువకులు హాజరై అధికారులు తెలియజేసే విషయాలను గ్రహించి ముందడుగు వేయాలని 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయసున్న నిరుద్యోగులు ఈ అవగాహన కార్యక్రమానికి హాజరు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధికారులు హాజరవుతారన్నారు.

## మురుగు కాలువలు పూడిక తీయాలంటూ వినతి



**దర్శి, జనవరి 28, ప్రభాతవార్త**

3వ వార్డులో మురుగు కాలువల పూడిక తీసి, శుభ్రం చేయాలని మహిళా సంఘం మండల అధ్యక్షురాలు తాండవ లక్ష్మీ కోరారు. ఈ మేరకు స్థానిక ప్రజలతో దర్శి మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.హరీష్‌కి సంతకాలలో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ చౌటపాలెం రోడ్డులో ఉన్న లైబ్రరీ నుంచి సందువారిపాలెం వెళ్లే రోడ్డులో మురుగునీరు రోడ్డుపై ప్రవహించి నడిచేందుకు వీలు లేకుండా ఉందని బురదతో పాటు పాచి పట్టడంతో జారి పడుతున్నారని, కనుక మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని మురుగు కాలువలు పూడిక తీయించి శుభ్రం చేయాల్సిందిగా అధికారులను కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తాండవ పద్మ, సందు రంగమ్మ, భాగ్యలక్ష్మీ, రైతు సంఘం నాయకులు సందు వెంకటేశ్వరరావు ఉన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన వార్డు కౌన్సిలర్ తిరుపతయ్య



**దర్శి, జనవరి 28, ప్రభాతవార్త**

13వ వార్డు కౌన్సిలర్ తిరుపతయ్య పాఠశాలలో అమలు జరుగుతున్న ఎండీఎం పథకాన్ని గురించి తెలుసుకొని భోజనం రుచి చూసి సంతృప్తి చెంది, వంటవారితో.. మెనూ ప్రకారం భోజనం తయారు చేసి పిల్లలకు వడ్డించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పిల్లలకు అందుతున్న తీరు తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల హెచ్ఎం డి.వెంకటరెడ్డిని, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాల పట్ల హెచ్ఎం పని తీరును, పేద పిల్లల కోసం దాతల నుండి నోట్ బుక్స్, ఆట వస్తువులు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని కొనియాడారు. పాఠశాలకు కావాల్సిన అవసరాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి చేయిస్తానని తెలిపారు.

## దర్శి వ్యవసాయ పరిశోధనా స్థానంలో శిక్షణ, సందర్శన కార్యక్రమం

### - వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త పి.సంధ్యారాణి



**దర్శి, జనవరి 28, ప్రభాతవార్త**

స్థానిక దర్శి వ్యవసాయ పరిశోధన స్థానంలో జనవరి మాసానికి గాను శిక్షణ, సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.సంధ్యారాణి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం కంది కోత దశలో ఉందని, కొన్ని చోట్ల వరి నారుమళ్లు వేస్తున్నారని తెలిపి, ఈ పంటలలో తగు సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే నాణ్యమైన దిగుబడిని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రకాశం జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు మాట్లాడారు. కృషి విజ్ఞాన కేంద్రం ఫోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ మాట్లాడారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్ మాట్లాడారు. ఉద్యాన పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు డైరక్టర్ రత్న మంజుల, వ్యవసాయ పరిశోధన స్థానం రీసెర్చ్ అసోసియేట్ హరిత, వివిధ మండలాల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**అద్దంకి , జనవరి 28, ప్రభాతవార్త**

సింగరకొండ శ్రీరామ వృద్ధాశ్రమంలో రోటరీ క్లబ్ సింగరకొండ,అద్దంకి ఆధ్వర్యంలో, బుధవారం కాశి తీర్ధ యాత్ర ముగించుకుని వచ్చిన సందర్భంగా, సోమేపల్లి రమ్యకృష్ణ, శ్రీనివాసరావు సౌజన్యంతో ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సెక్రెటరీ అళహరి హరి ప్రసాద్, అంజద్ భాషా ,తమ్మన శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య ,లక్ష్మీరెడ్డి, పూర్ణయ్య, నర్రా రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలిసిన వెంకటరామరాజు



**సీఎస్‌పురం, జనవరి 28, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజును ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో బుధవారం మాజీ సర్పంచ్ భైరవకోన దేవస్థానం మాజీ చైర్మన్ గుంటిమడుగు వెంకట రామరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్‌రాజుతో వెంకటరామరాజు మాట్లాడుతూ వచ్చే నెలలో మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాటక కేంద్రమైన భైరవకోనను కుటుంబ సమేతంగా సందర్శించాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ తప్పకుండా భైరవకోన వచ్చి త్రిముఖ దుర్గంబను దర్శించుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర జర్నలిస్టు సంగిశెట్టి పీరయ్య నాయుడు, అంబవరం టీడీపీ బూత్ ఇన్‌చార్జి రుద్రరాజు, రాజేంద్ర రాజు తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీ.. వ్యక్తి మృతి




**కొనకనమిట్ల, జనవరి 28, ప్రభాతవార్త**

పొదిలిచిన్న బస్టాండ్ సమీపంలో ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో అనపర్తి పెద్ద యలమంద(60) అనే వృద్ధుడు తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. బాప్టిస్ట్ పాలెంకు చెందిన అపర్తి పెద్ద యలమంద అనే వృద్ధుడు తెల్లవారుజామున టీ తాగడానికి వెళ్తుండగా విజయవాడ నుండి కనిగిరి వెళ్తున్న ఆర్టీసీ డీలక్స్ బస్సు పెద్ద యలమందను వెనుక నుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## గార్లెదిన్నె సమీపంలో వృధాగా పోతున్న సాగర్ నీరు

**కొనకనమిట్ల, జనవరి 28, ప్రభాతవార్త**

మండలంలోని గార్లెదిన్నె సమీపంలో సాగర్ నీటి పైపులైన్ దెబ్బతిని నీరు వృధాగా పోతున్నాయి. ఫ్లోరిన్ నీటి నుంచి ప్రజలను విముక్తి చేయాలనే ఉద్దేశంతో కోట్లాది రూపాయలు వెచ్చించి సాగర్ నీటిని సరఫరా చేస్తున్నారు. సకాలంలో మరమ్మత్తులకు నోచుకోక తాగునీరు వృధాగా పోతుండడంతో పాటు నీరు కలుషితవుతుందని ప్రజలు వాపోతున్నారు. పలు గ్రామాలలో సాగర్ నీటి పైపులైను లీకేజీ అవుతున్నప్పటికి మరమ్మత్తులు అంతంత మాత్రంగా చేపట్టడంతో రోజులు తిరక్కముందే లీకులు యధావిధేనంటున్నారు.

## పాఠశాలలో ఆగిన అభివృద్ధి పనులను వేంటనే పూర్తి చేయాలి

### - జిల్లా అధికారి- షేక్ అలీ సైదావలి



**సంతమాగులూరు, జనవరి 28,ప్రభాతవార్త**

పలు పాఠశాలలో ఆగిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా సమగ్ర శిక్షణ ఫైనాన్స్ అండ్ అకౌంట్ అధికారి షేక్ అలీ సైదావలి అన్నారు. బుధవారం సంతమాగులూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. మండల పరిధిలో ఉన్న 22 పాఠశాలలకు సంబందించిన నిధులు పెండింగు ఉన్న పాఠశాలల వారు వెంటనే ఆగిపోయిన పనులు పూర్తి చేసి నిధులను వెంటనే వినియోగించవలసినదిగా పిపిలను బ్యాంకు నందు సబ్మిట్ చేయవలసిందిగా మండల విద్యాశాఖాధికారులనుసైదావలి అదేశించారు.మండలంలోని 22పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంటనే వినియోగించు కోవాలని తెలిపారు.ఈ సమీక్షలో ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ వి.సత్యసాగర్, మండల విద్యాశాఖధికారులు వేమవరపు కోటేశ్వరరావు, దార్ల దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి ఆదేశాలతో విద్యుత్ సమస్యలు పరిష్కారం

### - తమ్మవరంలో 1.32కోట్లతో విద్యుత్ వ్యవస్థ అధునీకరణ



**కొరిసపాడు , జనవరి 28, ప్రభాతవార్త**

విద్యుత్ శాఖామంత్రి అదేశాల మేరకు కొరిసపాడు మండలం, తమ్మవరం గ్రామలో 1.32కోట్లతో చేపట్టిన విద్యుత్ అధునీకరణ పనులు పూర్తి ఆయ్యాయి. గ్రామంలో గతంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో గ్రామ ప్రజలు అనేక ఇక్కట్లు పడుతుండేవారు. గత సంవత్సరం అక్టోబర్ 18న గ్రామంలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు ప్రజలు తమ గ్రామంలోని విద్యుత్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి గొట్టిపాటి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నల్లూరు మస్తాన్ రావుకు ఆ సమస్యలు పరిష్కరించమని ఆదేశాలిచ్చారు. మంత్రి ఆదేశాల మేరకు గ్రామంలో ఉన్న పాత స్తంభాలను మార్చి కొత్తగా 425 స్తంభాలు కొత్త లైన్లలను ఏర్పాటు చేశారు. అంతేగాక గ్రామానికి నిరంతరం త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించడానికై 100 కె వి ఏ ట్రాన్స్ఫార్మర్లు4, 25 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ 1 ఏర్పాటు చేశారు. బుధవారం విద్యుత్‌శాఖ అధికారులతో గ్రామానికి విచ్చేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నల్లూరి మస్తాన్‌రావు గ్రామ సచివాలయంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. గ్రామస్తుల నుంచి విద్యుత్ సమస్యలపై తమ శాఖ కోటి 32 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన నూతన విద్యుత్ సౌకర్యాల గురించి, తమ సిబ్బంది పనితీరు గురించి ఆరా తీశారు. గ్రామస్తుల నుంచి సంతృప్తికర సమాధానం రావడంతో ఆయన సంతోషం వెలిబుచ్చారు. అనంతరం బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్లను తమ్మవరపు హనుమంతరావు చేత ప్రారంభింప చేశారు. ఈ కార్యక్రమంలో అద్దంకి డి, ఈ,ఈ,డి. దామోదరం, ఏ ఈ ఎం శ్రీనివాసరావు గ్రామస్తులు కరిచేటి రాంబాబు ,రామిరెడ్డి ఆంజనేయులు, ఎంకాం,తమ్మవరపుహనుమంతరావు లతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొని తమ గ్రామ విద్యుత్ సంస్థలు పరిష్కరించిన గొట్టిపాటి రవికుమార్‌కు, విద్యుత్ శాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్‌టిసి అవరణలో మొక్కలు పంపిణీ చెసిన రాచమల్లు

### - మొక్కలు నాటిన ఆర్‌టిసి డిఎం




**అద్దంకి , జనవరి 28, ప్రభాతవార్త**

గ్రీన్ అద్దంకి కార్యక్రమంలో భాగంగా ఆ నలుగురు చారిటబుల్ ట్రస్టు నిర్వాహుకులు రాచమల్లు శివాంజనేయులు అద్దంకి ఆర్‌టిసి డిపో అవరణలో మొక్కలను ఆర్‌టిసి సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి డిఎం రామమోహనరావు గార్యేజి, డిపో,బస్టాండ్ అవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి సిబ్బంది, గ్రీన్ అద్దంకి కార్యక్రమ నిర్వాహుకులు రాచమల్లు శివాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి నియోజకవర్గానికి రెండు నూతన సబ్ స్టేషన్ల మంజూరు : మంత్రి వెల్లడి




**అద్దంకి , జనవరి 28,ప్రభాతవార్త**

లో-వోల్టేజి సమస్య పరిష్కారం కొరకు అద్దంకి నియోజకవర్గంలో మరో రెండు 33/11 కెవి నూతన సబ్‌స్టేషన్లు మంజూరు చేసినట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. నియోజక వర్గ ప్రజలకు విద్యుత్ సమస్య, అంతరాయం లేకుండ విద్యుత్‌ను అందించే లక్ష్యంగా రెండు సబ్‌స్టేషన్లును మంజూరు చేశారు. 8.99కోట్ల అంచనా వ్యయంతో రెండు నూతన సబ్‌స్టేషన్ల్‌ను నిర్మించనున్నారు. అద్దంకి మండలం, పేరాయపాలెం వద్ద 4.63కోట్ల వ్యయంతో ఒక సబ్‌స్టేషన్, జె.పంగులూరు మండలం, తూర్పు కొప్పెరపాడులో 4.36కోట్లతో మరో సబ్‌స్టేషన్‌ను నిర్మిస్తారు. ఆమేరకు విద్యుత్‌శాఖ నుండి మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. పేరాయపాలెం వద్ద నిర్మించే సబ్‌స్టేషన్ వలన పేరాయపాలెం, ధేనువకొండ, ఒమ్మినేనివారిపాలెం గ్రామాలకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి దోహదపడుతుంది.అదే విధంగా జె.పంగులూరు మండలం,తూర్పు కొప్పెరపాడు నిర్మించే సబ్‌స్టేషన్ వలన తూర్పుకొప్పెరపాడు, తక్కెళ్ళపాడు, చందలూరు, నూజెళ్ళపల్లి గ్రామాలలో లోవోల్టేజి సమస్య తొలగి, నిరంతర, నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి రానున్నది. ఈ రెండు సబ్‌స్టేషన్ల మంజూరుతో ఆయా గ్రామాల ప్రజలు,రైతులు, మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బైక్‌ను ఢీకొన్న లారీ : యువకుడు దుర్మరణం



**సంతమాగులూరు, జనవరి 28,ప్రభాతవార్త**

ముందుగా వెళుతున్న మోటార్ బైక్ ను వెనుక నుండి వస్తున్న లారీ అతివేగంతో ఢీకొనడంతో మోటర్ బైక్ పై వెళ్తున్న వ్యక్తి లారీ కిందపడి దుర్మరణం చెందిన సంఘటన బుధవారం జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గుంటుపల్లి శ్రీనివాసరావు తన తల్లిదండ్రులు బల్లికురవ మండలంలోని అంబడిపూడి గ్రామం లో నివసిస్తున్నారు. తన యూనికాన్ బైక్ పై తల్లిదండ్రుల దగ్గరకు వెళుతున్న సమయంలో అద్దంకి నార్కెట్పల్లి రహదారిలోని ఏల్చూరు వైపు నుండి కొమ్మలపాడు గ్రామం వైపు వెళ్తూ ఉండగా సైదా వలి నర్సరీ ఎదురుగా వెళ్లేసరికి అదే సమయంలో ఏల్చూరు వైపు నుండి కొమ్మాలపాడు గ్రామం వైపు వెళ్తున్నటువంటి ఆర్ జె 11 జి సి 5500 అను నెంబర్ గల లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా, నిరక్ష్యంగా వెళ్తూ గుంటుపల్లి శ్రీనివాసరావు(40) వెళ్తున్న బైక్ ను వెనుక వైపు నుండి ఢీ కొనగా శ్రీనివాసరావు లారీ టైర్ కింద పడి తీవ్ర రక్త గాయాలై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ విషయం గురించి మృతుడు శ్రీనివాసరావు భార్య అయిన గుంటుపల్లి సైదారాణి తగు చర్య నిమిత్తం సంతమాగులూరు పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయగా ఆమె ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై పట్టాభిరామయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేటలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు.

## మాజీ సిఎంతో అద్దంకి వైసిపి ఇన్‌చార్జి భేటి



**అద్దంకి , జనవరి 28, ప్రభాతవార్త**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ భేటి ఆయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ పంగా చేపట్టిన కార్యక్రమాలు,పార్టీ పరిస్థితిని అశోక్‌కుమార్ జగన్‌మోహన్‌రెడ్డికి వివరించినట్లు సమాచారం.

## జమ్మలమడక, మారెళ్ళ గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**ముండ్లమూరు, జనవరి28, ప్రభాతవార్త**

మండలంలోని జమ్మలమడక, మారెళ్ళ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి తిరుమల రావు మాట్లాడుతూ ప్రతి రైతు రబీ సీజన్ 2025-26 లో వేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలన్నారు. రబీ 2025-26 సీజన్లో సాగు చేసిన ప్రతి పంటలను ఈ పంట నమోదు చేయాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ ఐడీ ఉంటేనే ప్రతి రైతు ఏపీఏఐఎంఎస్ మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాల వెంకటయ్య, రాధామణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

